POLITICAL NEWS 9 (PN9TV)
NVR tv
ప్రతి మాట జనం కోసం
NAMA BORADCASTING PVT. LTD.
APTEL/RNI/2025/65981
# పొలిటికల్ పవర్
POLITICAL POWER
సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక
Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com
BHARAT TELUGU TV
N99 TV తెలుగు న్యూస్
సంపుటి : 04 సంచిక : 260 శుక్రవారం 25 జులై 2025 సంపాదకులు : నామ వినోద్ పేజీలు 10 వెల 5 రూ
పబ్లిషర్స్ : హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, గుంటూరు, విశాఖపట్నం , విజయవాడ, కర్నూల్,

# కేంద్రానికి చేరిన బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లు




తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ బిల్లు కేంద్రం హెూమ్ మంత్రిత్వ శాఖకు చేరింది. న్యాయ సలహా కోసం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేంద్రానికి పంపారు.

# క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ మధ్య దీర్ఘకాల భాగస్వామ్యం: ప్రధాని మోదీ



**బ్రిటన్ లో పర్యటిస్తున్న భారత ప్రధాని మోదీ**

**చారిత్రక ఒప్పందంపై సంతకాలు**

**భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం మొదలైందన్న మోదీ**

బ్రిటన్ తో కీలక వాణిజ్య ఒప్పందం అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆయన బ్రిటన్ పర్యటనలో ఉన్నారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. క్రికెట్ అనేది కేవలం ఒక ఆట మాత్రమే కాదని, అది ఒక ప్యాషన్ అని అభివర్ణించారు. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దేశాల మధ్య దీర్ఘకాల భాగస్వామ్యం కోరుకుంటున్నామని తెలిపారు.
"ఈ ఒప్పందంతో భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం మొదలైంది. ఇరుదేశాలు విజన్-2035 లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. రక్షణ, భద్రత, కృత్రిమ మేధ (ఏఐ), విద్య, సైబర్ సెక్యూరిటీ, ఇతర

# కేటీఆర్ బర్త్‌డే..

## విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు కేవలం శుభాకాంక్షలకే పరిమితం కాకుండా.. సామాజిక సేవకు వేదికగా మారాయి. ఈ సందర్భంగా.. మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ తన 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఉదారంగా సహాయం అందించారు. బోయిగూడలోని సెయింట్ ఫిలోమెనాస్ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో.. విద్యార్థుల సౌకర్యార్థం 100 బెంచీలను అందించారు. అంతేకాకుండా.. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువులో తొలి రెండు స్థానాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు 20 సైకిళ్లను బహూకరించారు.'గిఫ్ట్ ఏ స్మైల్' అనేది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు.. ఇది జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన నిరంతర సేవా కార్యక్రమం. సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి.. ముఖ్యంగా విద్యార్థులకు సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం,

# భారీ వర్షాలు...

## అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ఢిల్లీ నుంచి సీఎంవో అధికారులతో సమీక్ష**

**ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**



హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అక్కడి నుంచే సీఎంవో అధికారులతో ఆయన మాట్లాడారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు.ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని, నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

# ఇలాంటి సినిమాలకా మీరు సాయం చేసేది?:

## చంద్రబాబు, రేవంత్ రెడ్డిపై సీపీఐ నారాయణ ఫైర్



ఆర్.నారాయణమూర్తిని చూసి చంద్రబాబు, రేవంత్ సిగ్గుపడాలన్న నారాయణ
నారాయణమూర్తి సందేశాత్మక చిత్రాలు తీస్తాడని వెల్లడి
అలాంటి చిత్రాలకు మాత్రం రాయితీ ఇవ్వరని విమర్శలు
ఎర్రచందనం, బ్లాక్ మనీ, క్రైమ్ ను ప్రోత్సహించే చిత్రాలకు రాయితీ ఇస్తారని ఆగ్రహం
పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తిని చూసి ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిగ్గుతో తలవంచుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి

# బ్లాక్ మనీ కోసమే

## డిజిటల్ పేమెంట్స్ ఆపేశారు: వైఎస్ షర్మిల

ఆంధ్రప్రదేశ్ లిక్కం స్కాం వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రియాక్ట్ అయ్యారు. డిజిటల్ యుగంలో కేవలం నగదు రూపంలో అమ్మకాలు చేశారని, ఇదంతా కేవలం బ్లాక్ మనీ కోసమే అంటూ ఆమె వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలంటూ ఆమె డిమాండ్ చేశారు.
గన్నవరం ఎయిర్‌పోర్టులో వైఎస్ షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. మద్యం తయారీ నుంచి చివరి కొనుగోలు వరకు అవినీతి జరిగిందంటూ ఆమె ఆరోపించారు. ఇది కేవలం రూ. 3,500 కోట్ల మద్యం స్కాం మాత్రమే కాదని, పన్నులు ఎగ్గొట్టాలనే ఉద్దేశంతోనే కేవలం నగదుతో అమ్మకాలు చేశారన్నారు. డిజిటల్ యుగంలో కూడా నగదు అమ్మకాలు ఏంటని ఆమె ప్రశ్నించారు. నాన్ డ్యూటీ పేమెంట్లు మొత్తం బ్లాక్‌లోనే జరిగాయని.. ఈ మొత్తం వ్యవహారంపై సిట్ పూర్తి విచారణ చేపట్టాలని కోరారు.
బ్రాండెడ్ మద్యాన్ని నిలిపివేసి.. చీప్ లిక్కర్‌ను



# ఏపీలో మొత్తం రూ.70 వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఏపీలో మొత్తం రూ.70 వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## విజయవాడ, విశాఖ మెట్రో రైలు ప్రాజెక్ట్‌లపై

# శుభవార్త..ముహూర్తం ఫిక్స్



ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తోన్న విజయవాడ, వైజాగ్ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు కార్యరూపం దాల్చనున్నాయి. విశాఖ, విజయవాడ మెట్రో నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం టెండర్లను పిలవడానికి సిద్ధమైంది. మొత్తం రూ. 21,616 కోట్లతో ఈ రెండు ప్రాజెక్టులను నిర్మించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50% నిధులను ఈ ప్రాజెక్ట్‌లకు సమకూరుస్తాయి. తొలిదశలో విజయవాడ మెట్రో రైలు నిర్మాణం కోసం రూ. 10,118 కోట్లు, వైజాగ్ మెట్రో కోసం రూ. 11,498 కోట్లకు టెండర్లను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. "వైజాగ్ మెట్రో రైలుకు వీఎంఆర్డీఏ నుంచి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ. 4,101 కోట్లు నిధులు మళ్లించనున్నారు.
అలాగే, "విజయవాడ మెట్రోకు సీఆర్డీఏ నుంచి రూ. 3,497 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వాటాగా నిధులు ఏర్పాటు చేయనున్నారు. కాగా, ఇటీవల విజయవాడ మెట్రో

పొలిటికల్ పవర్

శుక్రవారం 25 - జులై - 2025

# ఏపీలో మరిన్ని నూతన పరిశ్రమలకు కేబినెట్ ఆమోదం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ(గురువారం జులై24) ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి మరీ గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని.. దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తో సంబంధాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మన చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేసిందని గుర్తు చేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు.

గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సీఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఏపీపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం గుర్తుచేశారు. 2024 నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది.

కాగా, అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏకసభ్య కమిషన్. తిరుపతిలో భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే తిరుపతిలో స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇలా ఎన్ని రోజులు క్రమబద్ధీకరణ చేసుకుంటూ వెళ్తామని కేబినెట్‌లో వ్యాఖ్యానించారు మంత్రి నాదెండ్ల మనోహర్. అందువల్లే మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుందామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# కేటీఆర్ బర్త్‌డే.. విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు కేవలం శుభాకాంక్షలకే పరిమితం కాకుండా.. సామాజిక సేవకు వేదికగా మారాయి. ఈ సందర్భంగా.. మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ తన 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఉదారంగా సహాయం అందించారు. బోయిగూడలోని సెయింట్ ఫిలోమెనాస్ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో.. విద్యార్థుల సౌకర్యార్థం 100 బెంచీలను అందించారు. అంతేకాకుండా.. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువులో తొలి రెండు స్థానాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు 20 సైకిళ్లను బహుకరించారు.'గిఫ్ట్ ఏ స్మైల్' అనేది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు.. ఇది జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన నిరంతర సేవా కార్యక్రమం. సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి.. ముఖ్యంగా విద్యార్థులకు సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తుకు బాటలు వేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. సైకిళ్ల పంపిణీ విద్యార్థులు పాఠశాలకు సులభంగా చేరుకోవడానికి సహాయపడుతుంది. తద్వారా వారి హాజరు శాతం పెరుగుతుంది. దీంతో నాణ్యమైన విద్యకు అందించవచ్చు అనేది ఈ కార్యక్రమం ఉద్దేశం.ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో జోగినపల్లి సంతోష్ కుమార్ తో పాటు.. తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. వారు విద్యార్థులతో ముచ్చటించి.. వారిని ఉన్నత లక్ష్యాల దిశగా ప్రోత్సహించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు రాజకీయ నాయకులు, ప్రముఖులు సమాజం పట్ల తమ బాధ్యతను గుర్తించడాన్ని సూచిస్తాయి. కేటీఆర్ జన్మదినం సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్లో సానుకూల వాతావరణాన్ని సృష్టించడమే కాకుండా.. ఇతరులు కూడా సామాజిక సేవలో పాలుపంచుకోవడానికి స్ఫూర్తినిస్తుంది. ఇది బీఆర్ఎస్ పార్టీ సామాజిక సేవ పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తోంది.

# విజయవాడ, విశాఖ మెట్రో రైలు ప్రాజెక్ట్‌లపై శుభవార్త.. రేపే ముహూర్తం ఫిక్స్

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తోన్న విజయవాడ, వైజాగ్ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు కార్యరూపం దాల్చనున్నాయి. విశాఖ, విజయవాడ మెట్రో నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం టెండర్లను పిలవడానికి సిద్ధమైంది. మొత్తం రూ. 21,616 కోట్లతో ఈ రెండు ప్రాజెక్టులను నిర్మించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50% నిధులను ఈ ప్రాజెక్ట్‌లకు సమకూరుస్తాయి. తొలిదశలో విజయవాడ మెట్రో రైలు నిర్మాణం కోసం రూ. 10,118 కోట్లు, వైజాగ్ మెట్రో కోసం రూ. 11,498 కోట్లకు టెండర్లను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. "వైజాగ్ మెట్రో రైలుకు వీఎంఆర్డీఏ నుంచి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ. 4,101 కోట్లు నిధులు మళ్లించనున్నారు.

అలాగే, "విజయవాడ మెట్రోకు సీఆర్డీఏ నుంచి రూ. 3,497 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వాటాగా నిధులు ఏర్పాటు చేయనున్నారు. కాగా, ఇటీవల విజయవాడ మెట్రో కారిడార్లను ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్, జైకా, ప్రపంచ బ్యాంకు వంటి విదేశీ బ్యాంకుల ప్రతినిధులు పరిశీలించారు. అనంతరం మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డితో వీరు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మెట్రో రైలు ప్రాజెక్టుల కోసం రుణం గురించి చర్చించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా విజయవాడ, వైజాగ్ నగరాల్లో రవాణా వ్యవస్థ మరింత అభివృద్ధి చెందుతుంది. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుంది.ఇక, తొలిదశలో విశాఖపట్నంలో 46 కిలోమీటర్ల మేర మూడు కారిడార్లు నిర్మించనున్నారు. అలాగే, విజయవాడలో రెండు దశల్లో మెట్రో రైలు ప్రాజెక్టును చేపడతారు. మొదటి దశలో రెండు, తర్వాతి దశలో మరో కారిడార్ నిర్మాణం చేస్తారు. ఇప్పటికే వీటికి సంబంధించిన డీపీఆర్‌లను ప్రభుత్వం ఆమోదించింది. విశాఖ నగరంలో మొదటి కారిడార్ వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు 34 కి.మీ ఉంటుంది. రెండో కారిడార్ గురుద్వార జంక్షన్ నుంచి పాత పోస్టాఫీస్ వరకు 5 కి.మి. ఉంటుంది. మూడో కారిడార్ తాటిచెట్లపాలెం నుంచి చినవాల్తేర్ వరకు 6 కి.మీ. ఉంటుంది. అనంతరం రెండో దశలో కొమ్మాది నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు 30 కి.మీ. మేర ఇంకో కారిడార్ నిర్మిస్తారు.విజయవాడలో కారిడార్ 1ఏ గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ (పీఎన్బీ).. కారిడార్ 1బీ పీఎన్బీ నుంచి పెనమలూరు వరకు నిర్మిస్తారు. రెండో దశలో కారిడార్ 3 బస్టాండ్ నుంచి అమరావతి వరకు నిర్మించనున్నారు. మొదటి దశలో 38.4 కి.మీ. మేర కారిడార్లను నిర్మించాలని ప్రతిపాదించారు. రెండో దశలో 27.5 కి.మీ., మేర మూడో కారిడార్‌ను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత పదేళ్ల నుంచి ఈ రెండు నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్ట్‌లు చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా.. ఇప్పటికి కొలిక్కి వచ్చాయి.

# ఢిల్లీకి చేరిన బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లు

తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ బిల్లు కేంద్రం హోమ్ మంత్రిత్వ శాఖకు చేరింది. న్యాయ సలహా కోసం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేంద్రానికి పంపారు.హైదరాబాద్, జులై 24: తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందిన 42 శాతం బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లు ఆర్డినెన్స్ గురువారం కేంద్ర హోంమంత్రిత్వశాఖకు చేరింది. న్యాయ సలహా కోసం హోమ్ శాఖకు ఆర్డినెన్స్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పంపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌పై ఇప్పటికే అడ్వకేట్ జనరల్‌తోపాటు పలువురు సీనియర్ న్యాయవాదులతో గవర్నర్ చర్చించారు. అనంతరం ఈ బిల్లును కేంద్రానికి ఆయన పంపారు. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందిన ఈ బిల్లు.. గత మూడు వారాలుగా గవర్నర్ వద్ద ఉన్న సంగతి తెలిసిందే.ఆ క్రమంలో బిల్లుపై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేశారు. వాటిని అడ్వకేట్ జనరల్‌తోపాటు సీనియర్ న్యాయవాదులు నివృత్తి చేశారు. అనంతరం కేంద్రానికి పంపారు. అయితే గతంలో సుప్రీంకోర్టు సైతం 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదంటూ ఇచ్చిన తీర్పును ఈ ఆర్డినెన్స్ ఉల్లంఘించినట్లు అవుతుందా? లేదా? అంటూ గవర్నర్ అనుమానం వ్యక్తం చేశారు. అందులో భాగంగా న్యాయ సలహా కోసం కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు ఈ ఆర్డినెన్స్ పంపారు. ఇక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అంశంలో.. రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కొన్ని అధికారాలను కేటాయించింది. దీంతో రిజర్వేషన్లు పెంచుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది.మరోవైపు సెప్టెంబర్ 30వ తేదీ లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా బిల్లు ఆమోదం పొందితే.. వీటిని ఎన్నికల్లో అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది.

# క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ మధ్య దీర్ఘకాల భాగస్వామ్యం: ప్రధాని మోదీ

బ్రిటన్ తో కీలక వాణిజ్య ఒప్పందం అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆయన బ్రిటన్ పర్యటనలో ఉన్నారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. క్రికెట్ అనేది కేవలం ఒక ఆట మాత్రమే కాదని, అది ఒక ప్యాషన్ అని అభివర్ణించారు. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దేశాల మధ్య దీర్ఘకాల భాగస్వామ్యం కోరుకుంటున్నామని తెలిపారు.

"ఈ ఒప్పందంతో భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం మొదలైంది. ఇరుదేశాలు విజన్-2035 లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. రక్షణ, భద్రత, కృత్రిమ మేధ (ఏఐ), విద్య, సైబర్ సెక్యూరిటీ, ఇతర రంగాల్లో కలిసి ముందుకు సాగాలని నిర్ణయించాం. 6 బ్రిటన్ వర్సిటీలు భారత్ లో క్యాంపస్ లు ఏర్పాటు చేస్తున్నాయి" అని వివరించారు. ఇక, పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. "తీవ్రవాదం విషయంలో రెండు అభిప్రాయాలకు చోటు లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచ దేశాల మధ్య శాంతి పెంపొందించే విషయంలో భారత్-బ్రిటన్ కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణ వాదానికి కాలం కాదు%ెూ% ఇది శాంతికి సమయం" అని మోదీ స్పష్టం చేశారు. అటు, అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపైనా ప్రధాని మోదీ స్పందించారు. "అహ్మదాబాద్ విమాన దుర్ఘటనలో బ్రిటన్ లోని ఎన్నారైలు కూడా ఉన్నారు. విమాన ప్రమాద మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నాను. ఎన్నారైలు భారత సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నారు. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు%ెూ% భారత్ కు రావాలని ఆయనను ఆహ్వానిస్తున్నాను" అని పేర్కొన్నారు.

# ఇలాంటి సినిమాలకా మీరు సాయం చేసేది?: చంద్రబాబు, రేవంత్ రెడ్డిపై సీపీఐ నారాయణ ఫైర్

"నారాయణమూర్తి 'యూనివర్సిటీ' అనే సినిమా తీశాడు. అందులో ప్రశ్నాపత్రాల లీకేజి గురించి లక్షలాది మంది విద్యార్థులు ఎలా ప్రభావితం అవుతారు, ఎంత బాధపడతారు అనేది చూపించారు. ఒక సందేశాత్మక కోణంలో ఆ చిత్రాన్ని తీశారు. ఆ సినిమా ప్రివ్యూ చూశాను. నాకే ప్రభుత్వ సహాయం అక్కర్లేదని నారాయణమూర్తి అంటున్నాడు. అలాంటి నారాయణమూర్తిని చూసి సిగ్గుతెచ్చుకోవాలి.

కోట్ల రూపాయలతో సినిమాలు తీసేవాళ్లకు మీరు రాయితీలు ఇస్తారా? ఏపీ ముఖ్యమంత్రి కానీ, తెలంగాణ ముఖ్యమంత్రి కానీ... పవన్ కల్యాణ్ సినిమాకు, పుష్ప సినిమాకు, బాహుబలి సినిమాకు... ఇలాంటి వాటికి రాయితీ ఇవ్వడం ఏంటి? టికెట్ రేట్లు పెంచుకోమనడం, బ్లాక్ లో అమ్ముకోమనడం ఏంటి? ఇది దివాలాకోరు రాజకీయం తప్ప ఇంకోటి కాదు. ఇటువంటి పనులను ప్రజలు అసహ్యించుకుంటారు. ఈ సినిమాల్లో ఏవైనా సందేశం ఇచ్చారా? అటు, సందేశాత్మక చిత్రాలకేమో మీరు సాయం చేయడంలేదు... ఎర్రచందనం అమ్ముకోండి, బ్లాక్ మనీ చేసుకోండి, క్రైమ్ చేసుకోండి, కొట్టుకోండి, చంపుకోండి అంటూ హింసాత్మకంగా సాగే సినిమాలకు మీరు రాయితీలు ఇస్తున్నారు%ెూ% సమాజానికి ఉపయోగపడే సినిమాలకు మాత్రం మీరు రాయితీలు ఇవ్వడంలేదు... ఇంతకంటే దివాలాకోరు రాజకీయం ఉంటుందా?" అని దుయ్యబట్టారు.

# బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్స్ ఆపేశారు: వైఎస్ షర్మిల

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రియాక్ట్ అయ్యారు. డిజిటల్ యుగంలో కేవలం నగదు రూపంలో అమ్మకాలు చేశారని, ఇదంతా కేవలం బ్లాక్ మనీ కోసమే అంటూ ఆమె వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలంటూ ఆమె డిమాండ్ చేశారు.

గన్నవరం ఎయిర్‌పోర్టులో వైఎస్ షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. మద్యం తయారీ నుంచి చివరి కొనుగోలు వరకు అవినీతి జరిగిందంటూ ఆమె ఆరోపించారు. ఇది కేవలం రూ. 3,500 కోట్ల మద్యం స్కాం మాత్రమే కాదని, పన్నులు ఎగ్గొట్టాలనే ఉద్దేశంతోనే కేవలం నగదుతో అమ్మకాలు చేశారన్నారు. డిజిటల్ యుగంలో కూడా నగదు అమ్మకాలు ఏంటని ఆమె ప్రశ్నించారు. నాన్ డ్యూటీ పేమెంట్లు మొత్తం బ్లాక్‌లోనే జరిగాయని.. ఈ మొత్తం వ్యవహారంపై సిట్ పూర్తి విచారణ చేపట్టాలని కోరారు.

బ్రాండెడ్ మద్యాన్ని నిలిపివేసి.. చీప్ లిక్కర్‌ను ప్రోత్సహించడమనేది కుట్రతోనే జరిగిందంటూ గత ప్రభుత్వంపై షర్మిల ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సిట్ ఈ అంశాలపై దృష్టి పెట్టి.. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలని కోరారు. వైఎస్ జగన్ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి.. కేవలం నగదు విధానం ద్వారానే మద్యం అమ్మకాలు ఎందుకు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై కూడా ఇటీవల తన విల్లు ఎక్కుబెట్టారు. మహాశక్తి పథకంపై కూటమి ప్రభుత్వం ఇక చేతులెత్తేసినట్లేనని ఆమె అన్నారు. మహాశక్తి పథకం అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. మహాశక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం బంగాళాఖాతంలో కలిపేసినట్లేనని, సూపర్ సిక్స్‌లో ఒక సిక్స్‌కి పంగనామాలు పెట్టారంటూ ఎద్దేవా చేశారు. కేవలం మహిళల ఓట్లు దండుకోవడానికే ఈ పథకం మేనిఫెస్టోలో చేర్చారని.. ఆర్థిక అంచనా లేకుండానే గుడ్డిగా వేల కోట్ల హామీలు ఇచ్చారా? అంటూ ఆమె సూటిగా ప్రశ్నించారు.

# టీయుడబ్ల్యూజె -ఐజెయు కు మద్దత్తు తెలిపిన నాజా

తృతీయ మహాసభ కు విచ్చేసిన నాన్ అక్రెడిటేషన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం

తృతీయ మహాసభలో ఎమ్మెల్యే మేఘా వాగ్దానాలపై సంతోషం వ్యక్తం...!

ఎట్టి పరిస్థితిలోను జర్నలిస్ట్ లపై తప్పుడు కేసులు పెట్టొద్దని సూచన..!

సూచనపై స్పందించిన ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన నాజా అధ్యక్షులు..

జర్నలిస్ట్ లకు ఎమ్మెల్యే సహకారం అందించటంపై హర్షనీయం..!

జర్నలిస్ట్ ల సమస్యలపై కూడా అందరూ ఐక్యతతో ఉండాలని పిలుపు...!






పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో జూలై 24,2025: టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో మూడవ జిల్లా తృతీయమహాసభ జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరయ్యారు. వీరితోపాటు ఐ జె యు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి మరియు నాజా జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాజా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ... టీయూడబ్ల్యూజే ఐజేయు కు నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ పూర్తిస్థాయిలో మద్దతుగా ఉంటుందని అదేవిధంగా జర్నలిస్టులపై గత ప్రభుత్వం పెట్టిన కేసులు వంటి కక్ష సాధింపు చర్యలు ఈ ప్రభుత్వంలో ఎట్టి పరిస్థితిలో ఉండరాదని, ప్రజల లేదా ప్రభుత్వ శాఖల్లో జరిగే అక్రమాలపై రాసిన వార్తలపై వాస్తవ అవాస్తవాలను బేరీజు వేసుకొని అధికారులు మరియు అన్ని పార్టీల రాజకీయ నాయకులు స్పందించాలని, జర్నలిస్ట్ లపై కక్షసాధింపులకు పాల్పడవద్దని, లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు లంచాలకు చేయి చాచగా లేనిది జర్నలిస్ట్ లు యాడ్స్ టార్గెట్ కోసమో లేదా వృత్తి నిర్వహణలో భాగంగానో జర్నలిజంపై ఉన్న మక్కువలో భాగంగా మీ వ్యక్తి గత ప్రచారం కోసం సైతం పుక్కడికి సంవత్సరం మొత్తం వార్తలు రాస్తున్న జర్నలిస్ట్ లకు మీరు ఇచ్చే యాడ్స్ లేదా మరోటి సైతం తృణమే అని గ్రహించలేక తప్పుడు కేసుల వైపు మొగ్గు చూపటం సరికాదని అదేవిధంగా అమరచింతలో ఇందిరమ్మ ఇండ్ల విషయంపై సూచన ప్రాయంగా రవి అనే ప్రతి నిధి వార్తలు రాస్తే కేసులు పెట్టటం సరికాదని, అది కాంగ్రెస్ పార్టీ హయాంలో అసలే సరికాదని ఇటువంటి చర్యలకు పాల్పడితే, రాజకీయ నాయకులు వార్తను వార్తగా చూడకుండా తప్పుడు కోణంలో చూస్తే జర్నలిస్ట్ ల ఐక్యతను సైతం రుచి చూపాల్సి వస్తుందని అన్నారు. అదేవిధంగా ఇకపై ఒక్క జర్నలిస్ట్ కు అన్యాయం జరిగిన వందమంది జర్నలిస్ట్ లు స్పందించి చక్కదిద్దేయత్నం సైతం చేయాలని మన ఐక్యతే మన బలం, బలగం కావున ఏ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పటికీ మనమందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్తే ఎంతటి కఠోర ఇబ్బందినైనా తృణప్రాయంగా చెందించ వచ్చని ఏ జర్నలిస్ట్ కు అన్యాయం జరిగిన నాజా జాతీయ అధ్యక్షులు గా ముందుండి కాపాడేందుకు నా వంతు పూర్తి సహకారం ఉంటుందని ఎవరైనా సమస్యలో ఉంటే 9441739988 నెంబర్ కు పూర్తి ఆధారాలతో వాట్సాప్ లేదా కాల్ చేసి సహకారం పొందవచ్చని అన్నారు.

# సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర

## -మంత్రి తుమ్మల.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

## -మంత్రి పొంగులేటి













భారత్ టీవీ,పొలిటికల్ పవర్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల బ్యూరో డాక్టర్ యం యస్ చిన్ని. 24 జూలై, ఖమ్మం జిల్లా, వైరాబీఉత్సాహపూరిత వాతావరణంలో ఐజెయు జిల్లా మహాసభ-హాజరైన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరాహత్ అలీ,రాంనారాయణ సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని మీరందిస్తున్న సమాచారాన్ని నిరంతరం పరిశీలించి తగు సూచనలు చేయడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జర్నలిజం సమాజహితం కోరాలని జర్నలిస్టుగా పనిచేసేందుకు దక్కిన అవకాశాన్ని ప్రజలకు సేవ చేసేందుకు వినియోగించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభలు గురువారం వైరాలోని శబరి గార్డెన్స్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి -వందలాది మంది జర్నలిస్టులు మహాసభకు తరలి వచ్చారు. మహాసభను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తుమ్మల మాట్లాడుతూ 40 ఏళ్ల నా రాజకీయ జీవితంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టు మిత్రులు నాకు అన్ని విధాలా సహాయ సహకరాలను అందించారన్నారు. దేశంలో నాలుగు ప్రధాన వ్యవస్థల్లో మీడియా ఒకటని అన్ని వ్యవస్థలు గాడి తప్పినట్లే మీడియా కూడా గాడి తప్పిందని నిబద్ధతతో పని చేసి తిరిగి వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి గతంలో కృషి చేశానని మరో మారు సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత మంత్రులతో మాట్లాడతానని అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి -తీసుకెళ్తానన్నారు. ఐజెయు జర్నలిస్టు పక్షాన నిలబడి మరింత బలపడాలని తుమ్మల ఆకాంక్షించారు

లిజర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి-మంత్రి పొంగులేటి

జర్నలిస్టులు నేను అధికారంలో ఉన్నా లేకపోయినా నేను రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర నుంచి వెన్నంటి నిలిచారని వారి సమస్యలా -పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. -టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా జర్నలిస్టులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రిడేషన్లు, హెల్త్ కార్డులకు సంబంధించి అతి త్వరలో పరిష్కారం చూపుతానని -హామీ ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో జర్నలిస్టు సంఘాలతో కూర్చుని అక్రిడేషన్లకు సంబంధించి విధి విధానాలు -రూపొందిస్తామని ఆయన తెలిపారు. అక్రిడేషన్ల సమస్య పరిష్కారమైతే హెల్త్ కార్డుల సమస్య కూడా పరిష్కారమవుతుందన్నారు. -సమాజాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న జర్నలిస్టుల పక్షాన ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఇందుకు సంబంధించి ఇందిరమ్మ ప్రభుత్వానికి మరో ఆలోచన లేదన్నారు. గతంలో జర్నలిస్టులు నిర్బంధాలను ఎదుర్కొన్నారని అనేక ఇబ్బందులు పడ్డారని కానీ ఈ ప్రభుత్వంలో నిర్భయంగా వార్తలు రాసే స్వేచ్ఛను కల్పిస్తున్నామన్నారు. జర్నలిస్టు ఇండ్ల స్థలాలు ఎటువంటి సమస్య లేకుండా పంపిణీ చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతుందని పొంగులేటి తెలిపారు. జర్నలిస్టుల హక్కులకు ఎవరు భంగం కలిగించినా సహించబోమని ఆయన తెలిపారు.

హక్కులు, సంక్షేమం కోసం పోరాటం : విరాహత్ అలీ, రాంనారాయణ

జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం ఐజెయు పోరాడుతుందని రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ లు తెలిపారు. రాష్ట్రంలో అతిపెద్ద జర్నలిస్టు సంఘంగా కొనసాగుతున్న టియుడబ్ల్యూజె (ఐజెయు) అనేక హక్కులు సాధించిందని భవిష్యత్తులో మరిన్ని హక్కులు సాధించేందుకు పోరాడుతుందన్నారు. పాలకులు ఎవరైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ మహాసభల్లో వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రశేషు, మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు,సామినేని కృష్ణ మురారి,జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, ఆహ్వాన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కొత్త వెంకటేశ్వరరావు,ఏపూరి రాజారావు, ఖమ్మం జిల్లాకు చెందిన యూనియన్ నాయకులు మైసా పాపారావు, నలజాల వెంకట్రావు, కనకం సైదులు,భూపాల్, మహేందర్,నారాయణ, శివానంద,భారత్ టీవీ, పొలిటికల్ పవర్ రెండు తెలుగు రాష్ట్రాల బ్యూరో డాక్టర్ యం యస్ చిన్ని, సత్యనారాయణ,మురళి, పురుషోత్తం,కృష్ణార్జున్,సి జే టీవీ బ్యూరో చిన్ని,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు... గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.



శేరిలింగంపల్లి జూలై 24 పొలిటికల్ పవర్ న్యూస్. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి శాఖ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామ రావు పుట్టినరోజు సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ.మధురానగర్ కాలనీలలో అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్ హార్దిక జన్మదిన వేడుకలు జరుపుకున్నారు, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు పలకలు,నోట్ బుక్స్, పెన్సిల్స్, క్రాయన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నంరాజు, రాగం జంగయ్య యాదవ్, దార్గుపల్లి నరేష్, అంజమ్మ, బాలమణి,మాధవి,నారాయణ, నరేష్ సింగ్, బిక్షపతి, ప్రభాకర్, పొన్నయ్య,పరమేష్, ఖాదర్ ఖాన్, మక్ బూల్, తాహెర్ తదితరులు పాల్గొన్నారు

# - ఇందిరమ్మ ప్రభుత్వ మే ప్రజల ప్రభుత్వం పేద, బడుగు బలహీన ప్రజల కోసమే మేము పనిచేస్తున్నాము... తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



భారత్ టీవీ,పొలిటికల్ పవర్,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బ్యూరో డాక్టర్ యం యస్ చిన్ని,

24 జూలై ఖమ్మం : ఖమ్మం నగరంలోని 59వ డివిజన్, 60వ డివిజన్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం దానవాయిగూడెంలోని కార్తికేయ ఫంక్షన్ హాల్లో 1వ, 59వ, 60వ డివిజన్లకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఉచిత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హాస్టల్ మెస్, కాస్మొటిక్ ఛార్జీల పెంపు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పేదల జీవితాల్లో మార్పు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఈ మూడు డివిజన్ల పరిధిలో 150 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించామని, విడతల వారీగా లబ్ధిదారులకు రూ. 5 లక్షలను వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏ ఆడబిడ్డ ఇల్లు రాలేదని బాధపడొద్దని, రాబోయే మూడు విడతల్లో మిగిలిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక ఈ మూడు డివిజన్ల పరిధిలో రోడ్లు, డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనులకు సుమారు రూ. 23 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. గత పదేళ్లలో ఆనాటి ప్రభుత్వం చేయనిది, మన ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, టీపీసీసీ మహిళా కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు



తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో భారీ వర్షాలకు గుంతల మాయమైన రోడ్లు...

## వాహన చోదకుల ఇబ్బందులు దేవుడేరుగు...

## అడుగు తీసి అడుగు పెడితే గుంతలు,వర్షం నీరు..

## నాసిరకం రోడ్డులో వేసిన కార్పొరేటర్... దుమ్మెత్తి పోస్తున్న నగర ప్రజలు...

శేరిలింగంపల్లి జూలై 24 పొలిటికల్ పవర్ న్యూస్:అడుగు తీసి అడుగు పెడితే గుంతలమైన రోడ్లు, వర్షపు నీరు నడవలేని పరిస్థితిలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు, వర్షాకాలం వచ్చిందంటే చాలు వాహన చోదకులకు తీవ్ర ఇక్కట్లు పడక తప్పడం లేదు, ఇలాంటి సమస్యలు ఎక్కడో కాదు రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చందానగర్, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, మియాపూర్, పరిసర ప్రాంతాలలో రోడ్లు అధ్వాన్నంగా మారాయి, కోట్ల రూపాయలు మంజూరైన కార్పొరేటర్లు మరమ్మత్తులు చేయలేక రంగారెడ్డి జిల్లా రహదారులు, అంతర్గత రోడ్లు గుంతల మయంగా మారాయి, నేటి వరకు ఒక్క ఎమ్మెల్యే, కార్పొరేటర్ పట్టించుకున్న దాఖలలే లేవని ప్రజలు వాపుతున్నారు, శేర్లింగంపల్లి నియోజకవర్గం లో 8 డివిజన్లుగా విభజించబడ్డాయి, ఇందులో ఏ ఒక్క డివిజన్లలో కూడా అభివృద్ధి జరగకపోవడంతో ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు, నామమాత్రంగా డ్రైనేజీల మరమ్మతు పేరిట కార్పొరేటర్ నలుగురు మనుషులను వెంబడి పెట్టుకొని అక్కడ వచ్చి తనిఖీ చేశామని ఫోటో దిగి వాట్సాప్ లోనే పెడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు, అలాగే లింగంపల్లి, చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలలో మీరు నిండిపోయినప్పటికీ అవినీతికి నిలయంగా మారిన శేర్లింగంపల్లి జిహెచ్ఎంసి సిబ్బంది రోడ్ల వెంబడి నీరు నిలిచిన నీటిని తొలగించడంలో పూర్తిగా విపల మయ్యారని స్పష్టంగా చెప్పవచ్చు, గత వారం రోజులపాటు కురుస్తున్న భారీ



వర్షాలకు రోడ్లు గుంతల మయంగా మారి వాహన చోదకులు, నడకదారిన వెళ్లి ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు, చందానగర్ శ్రీదేవి టాకీస్ నుండి అమీన్పూర్ రోడ్డు వరకు గుంతల మాయంగా రోడ్డు ఉన్న నేటి వరకు మరమ్మతలు చేపడతామన్న కార్పొరేటర్ ఎంతవరకు ఊసే లేదని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి, పాపి రెడ్డి కాలనీలో రోడ్ల పైన నీరు నిలిచి ఉండడంతో వాహనాలు వెళ్లే సమయంలో నీళ్లు ఇండ్లలోకి వస్తున్నాయని ఇలాంటి సందర్భాలలో త్రాగునీరు కలుషితమయి అనేక రోగాల పాలవుతున్నట్లు తెలిసింది, వర్షాకాలం అతనుగా భావించి కొందరు వ్యక్తులు ఫిల్టర్ వాటర్ అడ్డమైన ఐ కెమికల్ పోసి విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది, సంబంధిత అధికారులు సకాలంలో చర్యలు తీసుకుని వాటిని తొలగించి వేయాలని ప్రజలు కోరుతున్నారు, ఇలాంటి సంఘటనలో ఎక్కువగా రాజీవ్ గృహకల్పలో ఇలాంటి వ్యవహారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శలు వస్తున్నాయి, వెంటనే అధికారులు స్పందించి లింగంపల్లి, చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలలో ఉన్న నీటిని తొలగించి రోడ్ల మరమ్మత్తు చేయించాలని ప్రజలు కోరుతున్నారు






## - ఇందిరమ్మ ప్రభుత్వ మే ప్రజల ప్రభుత్వం పేద, బడుగు బలహీన ప్రజల కోసమే మేము పనిచేస్తున్నాము...

### తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

భారత్ టీవీ,పొలిటికల్ పవర్,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బ్యూరో డాక్టర్ యం యస్ చిన్ని,

24 జూలై ఖమ్మం : ఖమ్మం నగరంలోని 59వ డివిజన్, 60వ డివిజన్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం దానవాయిగూడెంలోని కార్తికేయ ఫంక్షన్ హాల్లో 1వ, 59వ, 60వ డివిజన్లకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఉచిత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హాస్టల్ మెస్, కాస్మొటిక్ ఛార్జీల పెంపు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పేదల జీవితాల్లో మార్పు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఈ మూడు డివిజన్ల పరిధిలో 150 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించామని, విడతల వారీగా లబ్ధిదారులకు రూ. 5 లక్షలను వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏ ఆడబిడ్డ ఇల్లు రాలేదని బాధపడొద్దని, రాబోయే మూడు విడతల్లో మిగిలిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక ఈ మూడు డివిజన్ల పరిధిలో రోడ్లు, డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనులకు సుమారు రూ. 23 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. గత పదేళ్లలో ఆనాటి ప్రభుత్వం చేయనిది, మన ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, టీపీసీసీ మహిళా కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పొలిటికల్ పవర్
శుక్రవారం 25 - జులై - 2025

# జనసేనాని లక్ష్యం అరకులో నెర వేరేనా?







పొలిటికల్ పవర్ %ు% పిఎన్9 టీవీ అల్లూరి సీతారామరాజు జిల్లా బ్యూరో పి ఎల్ మూర్తి.!అరుకు:అరకు నియోజకవర్గంలో జనసేన పార్టీ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకల తయారయ్యింది, యువకులుపార్టీలో ఉవ్వేత్తున చేరుతున్న.. నడిపే నాయకుడు కానారావడం లేదు, ఇన్ చార్జ్ గా ఉన్న శెట్టి చిరంజీవి పార్టీ పెరిగేలా ప్రభావితం చేయలేకపోతున్నారు. కొత్తగా చేరిన సమర్ధి రఘు నాథ్ కొన్ని ప్రాంతాలకే పరిమితం అవుతున్నారు.జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ టీడీపీ కూటమీ ప్రభుత్వం లో కొనసాగుతూనే.. బలంగా ఉన్న కనీసం 60 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయడానికి ప్రణాళిక లు రచిస్తూ.. తరుచు అరకు నియోజకవర్గం లో పర్యటించి డోలి మోత గ్రామాల్లో తారు రోడ్లు మంజూరు చేస్తున్నారు.ఐనా సరేజనసేన పార్టీ ప్రభవం ఏ మాత్రం కనిపించడం లేదు.అరకు నియోజకవర్గంలో జనసేన బలోపేతం కాకపోవడానికి...
తెలుగుదేశం పార్టీ లో, టీడీపీ ఇన్ చార్జ్, విజయనగరం రిజనల్ ఆర్ టీ సీ చైర్మన్ సియ్యారి దొన్ను దొర, వైసీపీ లో..అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం,సీపీఎం పార్టీ నుండి అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు, బీజేపీ పార్టీ నుండి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతా కుమారి లు కూడ కొంత కారణం గా చెప్పొచ్చు,జనసేన బలోపేతం కావాలంటే మాస్ పాలోయింగ్ ఉన్న కొత్త నాయకులు అవసరం కనిపిస్తోంది.

## బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పాలేరు నియోజకవర్గం ఏదులాపురం మున్సిపాలిటీలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పొలిటికల్ పవర్ పిఎన్9 టీవీ ఖమ్మం జిల్లా బ్యూరో ఎన్ రమేష్ బాబు! పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పిలుపు మేరకు పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పెద్దతండా సెంటర్ లో లో ఘనంగా కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగినవి ఈ కార్యక్రమం లో ఖమ్మం రూరల్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పేరం వెనకటేశ్వర్లు, గుండెబోయిన దరగయ్య, అక్కినేపల్లి వెంకన్న, ముత్యం కృష్ణారావు, లక్ష్మణ్ నాయక్, గూడా సంజీవరెడ్డి,నారపాటి రమేష్, వెంపటి ఉపేందర్, అట్టురి వీరబాబు, మట్టా వెంకటేశ్వర్లు మొర్రిమెకాల నాగేశ్వరావు, తేజవత్ బాలు నాయక్, బండి సతీష్, జానకిరాములు, గణపారపు శ్రీనివాస్, దామాల రవి శంకరరాజు, శీలం ,సురేష్, కోకిల రామారావు బానోత్ కృష్ణ, గడ్డం వీరన్న, ఏపూరి తరుణ్, అఖిటివరుణ్, కొట్టె రాజేష్, గొర్రె నవీన్,ఖమ్మం రూరల్ సోషల్ మీడియా మేకల ఉదయ్ కుమార్ తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు



## ప్రియాంక గాంధీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

### రెండు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి
### కులగణన వివరాలను ప్రియాంక గాంధీతో పంచుకున్న ముఖ్యమంత్రి
### బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు అండగా ఉంటామని ప్రియాంక హామీ

పొలిటికల్ పవర్ న్యూస్తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీని కలిశారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన పలువురితో సమావేశమవుతున్నారు. ప్రియాంక గాంధీతో భేటీ సందర్భంగా తెలంగాణలో చేపట్టిన కులగణన సర్వేకు సంబంధించిన వివరాలను పంచుకున్నారు.
ఎన్నికల్లో, విద్య, ఉద్యోగాల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రియాంక గాంధీ అభినందించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు తాము అండగా ఉంటామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. ప్రియాంక గాంధీతో కలిసిన ఫొటోను రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా షేర్ చేశారుమోదీ పుట్టుకతో బీసీ కాదుప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టుకతో బీసీ కాదని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ సర్వే విధానంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు ఆయన ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కులగణన సర్వే దేశానికి దిక్సూచిలా నిలుస్తుందని అన్నారు. ఈ సర్వేపై కొన్ని వర్గాల నుంచి అభ్యంతరం వచ్చిందని, పరిస్థితులను బట్టి ముందుకు సాగాలని చెప్పి వారిని ఒప్పించామని తెలిపారు. నరేంద్ర మోదీ బీసీల కోసం ఏమీ చేయరని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీల కోసం అన్ని త్యాగాలను చేస్తోందని అన్నారు.



# కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎవరి పాలు చేస్తాడో...?

### ఇండ్లు లేవని పేదలు మొత్తుకుంటే నిర్మించిన ఇల్లు ఇవ్వడానికి ఇంత అహంకారమా...?
### ప్రజా పాలన దరఖాస్తులు ఎందుకు పెట్టుకోమన్నాడు ఎందుకు...?
### నిలదీస్తున్న ప్రజలు..



శేరిలింగంపల్లి జూలై 24 పొలిటికల్ పవర్ న్యూస్ కే బి రాజు :గత రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి అందులో కొంతమందికి మాత్రమే ఇవ్వడంతో మిగతా ఇండ్లలో అక్రమంగా కొంతమంది అమ్ముతున్నారని తెలిసింది, కొంతమంది దళారులు ఇలాంటి వ్యవహారానికి తల దూర్చినట్లు సమాచారం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అర్హులైన లబ్ధిదారులు ప్రజాపాలన కార్యక్రమంలో ఇండ్లు నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారు, నిర్మించిన ఇండ్లను కొంతమంది అక్రమించుకున్నట్టు సమాచారం అందింది, మరికొంతమంది ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు కూడా ఇండ్లను అమ్ముకొని వెళ్ళిపోతున్నట్లు సమాచారం, ఇదే అదనుగా భావించిన కొంతమంది దళారులు అవే ఇండ్లను 20 వేల రూపాయలకు విక్రయించినట్లు తెలిసింది, మరికొన్ని ఇల్లు ఖాళీగా ఉన్న నేటి వరకు నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పంపిణీ చేయకపోవడంలో పూర్తిగా విఫలమయ్యాడని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు, రేవంత్ రెడ్డి పేరు చెప్పుకొని ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు వాళ్ల అనుచరులకు కొల్లూరు లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కాక గుల్మోహర్ పార్కులో నిర్మించిన ఇండ్లను సైతం అంతర్గతంగా కొంతమంది టిఆర్ఎస్ కు చెందిన నాయకులు విక్రయిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది, కొన్ని ఇండ్లలో విద్యుత్తు, నీటి సరఫరా లేకపోవడంతో అటుకుల బొంతగా మారిన కొల్లూరు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితి ఇంటికి చేటున్న రేవడిలా తయారయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలకు పంపిణీ చేస్తామని చెప్పి 16 నెలలు గడుస్తున్న నేటి వరకు పంపిణీ చేయడంలో పూర్తిగా ముఖ్యమంత్రి విఫలమయ్యాడని సర్వత్ర ఆరోపణలు వస్తున్నాయి, మరికొంతమంది పటాన్ చెరువుకు చెందిన ప్రజలకు అక్కడ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అంతర్గతంగా అనుమతులు ఇచ్చినట్లు తెలిసింది, ఇన్ని జరుగుతుంటే అర్హులైన నిరుపేదలకు ముఖ్యమంత్రి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేనా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి, ఇది మాటల ప్రభుత్వాలే కానీ చేతల ప్రభుత్వం కాదని ప్రతిపక్ష పార్టీలు అన్నట్టుగానే రేవంత్ రెడ్డి చేస్తున్నాడని సమాచారం, ఇంటి అద్దెలు చెల్లించలేక పాలమూరు జిల్లా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే చూస్తూ ఊరుకోవడం ముఖ్యమంత్రి తగని పని అని స్పష్టంగా చెప్పవచ్చు, అసలు ఈయనకు ప్రజల మీద ప్రేమ అనురాగం ఉందా లేదా అనే ప్రశ్నలు రెండే రెండు సమాధానం చెప్పాలని ప్రజల ముక్కుసూటిగా అడుగుతున్నారు, శేరిలింగంపల్లికి అతి దగ్గర ఉన్న కొల్లూరు గ్రామంలో డబుల్ బెడ్ రూములు ఇండ్లు వస్తాయనే నమ్మకముతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో తెడ్డు పెట్టాడని మహిళలు,ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నారు, రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకపోవడం ఇదే అంశంగా భావించవచ్చు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా స్పందించి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి వెంటనే పంపిణీ చేయాలని కోరుతున్నారు, ఇందులో నీ పార్టీ కార్యకర్తలతో పాలమూరు జిల్లా నుండి వచ్చిన ప్రజలు ఉన్నారయ్యా... అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నచందంగా చేయకు రేవంత్ రెడ్డి అని వాపోతున్నారు.



## పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది...
## కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్...



దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని ఈ పథకం ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని రేషన్ డీలర్లు పార్టీ డివిజన్ అధ్యక్షులతో ఆయన గురువారం మూసాపేట్ లోని హిమదుర్గ భవన్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు కొందరు సమయపాలన పాటించడం లేదని ఏ రోజు ఇస్తారో కూడా రేషన్ తెలియని పరిస్థితి ఉందని దీంతో సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కొందరు పార్టీ నాయకులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారన్నారు .గోధుమలు స్టాక్ ఉన్నా లేదని లబ్ధిదారులకు ఇవ్వడం లేదని ఇటీవల ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో రమేష్ డీలర్లతో నాయకులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ దీనివల్ల ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు వచ్చిందని ఇలాంటి పథకాన్ని తప్పకుండా చివరి లబ్ధిదారు వరకు ప్రయోజనం చేకూరాలని రేషన్ డీలర్లకు సూచించారు, రేషన్ షాపుల వద్ద సమయపాలనకు సెలవులకు సంబంధించి ఒక బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలందరికీ సౌకర్యంగా ఉంటుందన్నారు,షాపు వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో ప్రదర్శించాలన్నారు.రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయినా పేదవాడికి మంచి బియ్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.

## రాజీవ్ గృహకల్పలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయండి సీఎం సార్...

శేరిలింగంపల్లి జూలై 24 పొలిటికల్ పవర్ న్యూస్. శేరిలింగంపల్లి 106 డివిజన్ లో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానికులు కోరుతున్నారు, ఇక్కడ జరిగే అన్యాయాలను అరికట్టడానికి అవుట్ పోలీస్ స్టేషన్ చాలా అవసరమని స్థానికులు భావిస్తున్నారు, చందానగర్ పోలీస్ స్టేషన్ వెళ్లే వరకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే ప్రజల మాట ప్రకారంగా ఔట్ పోలీస్ స్టేషన్ ను రాజీవ్ గృహకల్పలోని ఆటో స్టాండ్ సమీపంలో ప్రభుత్వ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎక్కువ శాతం ఇక్కడ గంజాయి, బెల్ట్ షాపులు, యువత పక్కదారి పడుతున్నారని, ప్రజల బాగు కోసం తమవంతు బాధ్యతగా చర్యలు తీసుకొని ముఖ్యమంత్రి అవుట్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు



# బీహార్ ఎన్నికల్లో నకిలీ ఓటర్లను తొలగించడానికి ఎన్నికల సంఘం (సిస్టమేటిక్ ఇన్వెస్టిగేషన్ రిపోర్టింగ్) అనే ప్రత్యేక విధానాన్ని ప్రవేశపెట్టింది.

పొలిటికల్ పవర్ ఎన్ వి ఆర్ టివి ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ స్టేట్ బ్యూరో యర్ర నాగరాజు రెడ్డి గ్రౌండ్ రిపోర్ట్. ఇందులో ప్రతి ఓటరు యొక్క సమాచారం జాగ్రత్తగా పరిశీలించి, ఒకే వ్యక్తి పేరు రెండు చోట్ల ఉండకూడదని చూసేలా బి ఎల్ వో లు లు ఇంటింటికీ వెళ్లారు. ఆధార్ లింక్ మరియు డిజిటల్ డేటా ద్వారా అసలైన ఓటర్లు ఎవరో గుర్తించి, నకిలీలను తొలగించటం జరుగుతుంది.ఇది న్యాయమైన, పారదర్శకమైన ఓటింగ్ కోసం చాలా కీలకమైన చర్య. ఇప్పుడు (సిస్టమాటిక్ ఇన్వెస్టిగేషన్%ఆ% రిపోర్టింగ్ ) విధానం బీహార్‌లో ఎలా పని చేస్తుందో, ఒక ఉదాహరణతో వివరంగా చూద్దాం:
ఒక వ్యక్తి పేరు "రామేష్ కుమార్", ఆయన పాట్నాలో ఉంటున్నారు. కానీ అనుకోకుండా అదే పేరు, అదే వ్యక్తి వివరాలు గయా జిల్లాలో కూడా ఓటరు జాబితాలో ఉన్నాయి. అంటే, ఆయనకు రెండు ఓటింగ్ కార్డులు ఉన్నట్లు అనిపిస్తోంది.ఈ పరిస్థితిని నియంత్రించేందుకే ఎస్ ఐ ఆర్ విధానం తీసుకురాబడింది.ఎస్ ఐ ఆర్ విధానం ఎలా పని చేస్తుంది:బి ఎల్ ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్ )ఇంటికి వస్తారు:రామేష్ కుమార్ ఇంటికి బి ఎల్ ఓ వెళ్తారు, వారి ఆధార్, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు చెక్ చేస్తారు.ఎస్ ఐ ఆర్ యాప్ ద్వారా సమాచారం ఎంటర్ చేస్తారు:
ఎల్ ఓ ఒక మొబైల్ యాప్ లేదా టాబ్లెట్ ద్వారా రామేష్ వివరాలను డిజిటల్‌గా నమోదు చేస్తారు.అదే వ్యక్తి పేరు మరో చోట ఉందా అని సిస్టమ్ చెక్ చేస్తుంది.డూప్లికేట్ గుర్తింపు:సాఫ్ట్‌వేర్ ఆధారంగా రెండు చోట్ల ఓటింగ్ నమోదు ఉంటే అది గుర్తించబడుతుంది.వెరిఫికేషన్ %ఆ% డిలీషన్:అధికారులు వివరాలు చెక్ చేసి, అసలైన ఓటర్ ఎక్కడ ఉండాలో నిర్ణయిస్తారు.మిగతా నకిలీ రిజిస్ట్రేషన్‌ను తొలగిస్తారు.ప్రయోజనాలు:నకిలీ ఓటింగ్ కట్టడి అవుతుంది.ఒకే వ్యక్తి రెండు ఓట్లు వేయడం ఆగుతుంది.న్యాయమైన, పారదర్శకమైన




ఎన్నికలు జరుగుతాయి.
ఓటర్ల జాబితా కచ్చితంగా ఉంటుంది.ఇదే విధంగా బీహార్‌లో లక్షలాది ఓటర్ల వివరాలు పరిశీలించి, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచుతున్నారు.ఎస్ ఐ ఆర్ యాప్ అంటే సిస్టం ఇన్వెస్టిగేషన్ అండ్ రిపోర్టింగ్ యాప్ ఇది ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా బి ఈ సి ఐ ) ద్వారా అభివృద్ధి చేయబడిన ఓ డిజిటల్ టూల్. దీని ప్రధాన ఉద్దేశ్యం: నకిలీ, డూప్లికేట్, లేదా మరణించిన ఓటర్లను గుర్తించి తొలగించడంవాస్తవిక ఓటర్లను ధృవీకరించడం టెక్నాలజీ అంశాలు:1. మొబైల్ బేస్ట్ ఇంటర్ ఫేస్ ఇది ఆండ్రాయిడ్ యాప్ లేదా టాబ్లెట్ యాప్ రూపంలో బూత్ లెవెల్ ఆఫీసర్స్ కి ఇది అందించబడుతుంది.ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు నమోదు చేసే యాప్.2. ఆధార్ అథెంటికేషన్ అండ్ డెకరేషన్ ఆధార్ నంబర్ ఆధారంగా ఓటర్ల సమాచారం ధృవీకరించడానికి ఈ యాప్ యూఐడిఏఐ డేటాబేస్‌ను లింక్ చేస్తుంది.ఇది డూప్లికేట్ లేదా ఫేక్ ఐడెంటిటీస్ గుర్తించడానికి కీలకం.3. జియో టాకింగ్ అండ్ జిపిఎస్ వ్యాలిడేషన్ బిఎల్ ఓ ఎక్కడి నుంచి సమాచారం సేకరిస్తున్నారో జిపిఎస్ ద్వారా ట్రాక్ చేస్తుంది.ఇది ఫీల్డ్ లెవల్ డేటా అగ్ర సికి ఉపయోగపడుతుంది.4. ఏ ఎల్ ఏ ఐ ఎం ఎల్ బేస్ట్ మ్యాచింగ్ ఆల్గారిథమ్స్ ఒకే వ్యక్తి బహుళ ఓటర్‌గా నమోదు అయ్యారా అనే విషయాన్ని గుర్తించేందుకు మిషన్ లెర్నింగ్ ఆల్గారిథమ్స్ ఉపయోగిస్తారు.ఈ అల్గోరిథమ్ములు పేరు, పుట్టిన తేదీ, చిరునామా, లింగం వంటి అంశాలను మ్యాచ్ చేసి సందేహాస్పద నమోదు గుర్తిస్తాయి.5. ఫోటో మ్యాచింగ్ అండ్ ఫేస్ సిమిలారిటీ చెక్ రెండు చోట్ల ఓటర్ల ఫోటోలు ఒకే వ్యక్తికి సంబంధించినవేనా అని తెలుసుకోవడానికి ఫేస్ సిమిలారిటీ మ్యాచింగ్ టూల్స్ ఉపయోగించబడతాయి.ఇది డీప్ లెర్నింగ్ ఆధారంగా పని చేస్తుంది.6. ( రియల్ టైం డేటా సింక్ టు సెంట్రల్ డేటాబేస్)బి ఎల్ ఓయాప్‌లో ఎంటర్ చేసిన సమాచారం రియల్ టైమ్‌లో ఈ సి ఐ. యొక్క సర్వర్లకు పంపబడుతుంది.ఈ డేటా ( స్టేట్ లెవెల్ అండ్ నేషనల్ లెవెల్ సర్వర్స్ )లో స్టోర్ చేయబడుతుంది.వాడుక విధానం %-% బి ఎల్ ఓ వర్క్‌ఫ్లో:(లాగిన్ టు ఎస్ ఐ ఆర్ యాప్ విత్ ఓటిపి ఆర్ క్రీడెంటిషనల్)ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరణ:పేరు, చిరునామా, ఆధార్ నంబర్, ఫోటో



లైవ్ డేటా వాలిడేషన్డుప్లికేట్ లేదా సమస్య ఉన్న ఎంట్రీలు యాప్‌లో చూపిస్తుంది.సబ్మిట్ విత్ జియో ట్యాగ్ అండ్ టైం స్టాంప్ఈ ఎస్ ఐ అఫీషియల్స్ ద్వారా రివ్యూకు వెళుతుంది భద్రత %ఆ% జరుగుతుంది.బి ఎల్ ఓ లు మాత్రమే యాప్‌ను యాక్సెస్ చేయగలరు (బయటి వారికి అందుబాటులో ఉండదు). ఫలితంగా పొందే ప్రయోజనాలు:ఓటర్ల జాబితా కచ్చితంగా ఉంటుంది.బూటకపు ఓట్లను



గోప్యతడేటా ఏ ఈ ఎస్ 256 ఎన్క్రిప్టింగ్ ద్వారా భద్రపరచబడుతుంది.ఆధార్ వివరాల వాడకం యు ఐ డి ఏ ఐ గైడ్‌లైన్స్ ప్రకారం మాత్రమే నిరోధించవచ్చు.ఎన్నికలు పారదర్శకంగా జరుగుతాయి.

## నూతన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులను అభినందించిన నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి

పొలిటికల్ పవర్ %ఆ%ఏ ఎన్ 9టీవీ తెలంగాణ స్టేట్ బ్యూరో వి శ్రీనివాస్! హైదరాబాద్ లోని స్థానిక తాజ్ కృష్ణ హోటల్ లో ఖమ్మం నగరానికి చెందిన తిగుళ్ళ వెంకట రమణ నూతన సొసైటీ అధ్యక్షులు మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన దరిపల్లి అనంత రాములు విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ ని శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ %ఆ% చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో సంఘాలను, సేవా కార్యక్రమాలను బలోపేతం చేసి కుమ్మరులందరూ ఆర్థికంగా ఎదగటానికి తగిన తోడ్పాటున అందించాలని సూచించారు. స్థానిక బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణ హోటల్లో మర్యాదపూర్వకంగా కలుసుకొని భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ నూతన సొసైటీ కార్యదర్శి డాక్టర్ ఇలాసాగరపు ప్రసాద్ కుల శ్రేయోభిలాషి మిత్రులు మారుపాక యాకన్న పాల్గొని కులస్తుల ఐక్యత కొరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిడిగొండ నరేష్ ప్రజాపతి ని అభినందించారు.





## తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆటో డ్రైవర్లు

పొలిటికల్ పవర్ %ఆ% ఎన్ వి ఆర్ టి వి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్ బ్యూరో ఎర్ర నాగరాజు రెడ్డి!
ఐఎన్టియుసి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి . వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ ని .కలిసి ఆటో డ్రైవర్ల సమస్యలను వివరించడం జరిగింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని ఎవరు ఆందోళన చెందవద్దని త్వరలోనే సమస్యలు పరిష్కారం చేస్తామని అన్నార ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ పార్లమెంటు ప్రధాన



కార్యదర్శి సిద్దల నగేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి యండి గయాజ్ పాషా, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట్ నాయుడు నగర ప్రధాన కార్యదర్శి పగిళ్లపల్లి రవి ,జిల్లా ఉపాధ్యక్షులు డిమార్ట్ జానీ, మెహరాజ్ , జనార్ధన చారి , నాగేంద్ర బాబు, లక్ష్మయ్య , మౌలాలి,శ్రీను, వేణు, నాగరాజు, నరసింహారావు,పుల్లారావు,రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పదోన్నతి ద్వారానే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం : జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్

పొలిటికల్ పవర్ న్యూస్‌కొమురం భీం,ఆసిఫాబాద్‌జిల్లా బ్యూరో ప్రతినిధి. జాదే శ్రీనివాస్.జులై,25.పదోన్నతి ద్వారానే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం : జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్‌కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధి పలు విభాగాల్లో పదోన్నతి పొందిన పోలీస్ అధికారులకు ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాలను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.
పదోన్నతి పొందిన పోలీస్ అధికారులు 1. తులసి రామ్, (ఎ.ఎస్.ఐ నుండి ఎస్సైగా పదోన్నతి ), లింగాపూర్ పోలీస్ స్టేషన్
2. జాఫరుద్దీన్ ( ఏ.ఆర్.ఎస్.ఐ నుండి ఆర్.ఎస్.ఐ గా పదోన్నతి.) ఎ.ఆర్. హెడ్ క్వార్టర్స్, ఆసిఫాబాద్.
3. వి.రాము ( హెడ్ కానిస్టేబుల్ నుండి ఏ.ఎస్.ఐ గా పదోన్నతి) రెబ్బెన పోలీస్ స్టేషన్
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....
పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని, ఎలాంటి రిమార్క్ లేకుండా



మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని,పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని అన్నారు.ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు.



## నేరాల నియంత్రణకే రెబ్బెన మండలం కైరిగూడ లో కార్డెన్ సర్చ్: రెబ్బెన సిఐ బుద్దె స్వామి

పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్‌జిల్లా బ్యూరో ప్రతినిధి. జాదే శ్రీనివాస్.జులై,25.ల నియంత్రణకే కార్డెన్ సెర్చ్ చేపడుతున్నామని రెబ్బెన సీఐ బుద్దె స్వామి పేర్కొన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఏఎస్పీ చిత్తరంజన్ ఆదేశాల మేరకు రెబ్బెన మండలంలోని కైరిగూడ గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు సీఐ తెలిపారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..
రెబ్బెన మండలంలోని కైరిగూడ గ్రామంలో ఇంటింటికి తనిఖీలు చేపట్టగా, 10 లీటర్ల గుడుంబా, నెంబర్ ప్లేట్ లేని 05 ద్విచక్ర వాహనాలు, మొత్తంగా 50 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోగా, సరైన ధృవపత్రాలు లేని వాహనాలకు చెలాన్స్ విధించారు.రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహించి,నేరాల నియంత్రణకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్డెన్ సెర్చ్ లో రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్,తిర్యాని ఎస్సై శ్రీకాంత్ లతో పాటు 20 మంది పోలీస్ సిబ్బందితో తనిఖీలు చేశామన్నారు.





పొలిటికల్ పవర్ సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం 25 - జులై - 2025

## పాపిరెడ్డి కాలనీలో పోలీసు ఔట్ పోస్ట్ ఏర్పాటు గురించి విజ్ఞాపన అందజేత .

శేరిలింగంపల్లి జూలై 24 పొలిటికల్ పవర్ న్యూస్.పాపిరెడ్డి కాలనీ, సందయ్య నగర్, రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప, సురభి కాలనీ తదితర ప్రాంతాలలో సుమారు 40 వేల పైచిలుకు జనాభా నివసిస్తున్నారని. ఇక్కడ మద్యపానం, గంజాయి మాదక దవ్యాల వినియోగం ఎక్కువగా జరుగుతన్నదని రాత్రి వేళల్లో శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడుతూ ఉండడమే కాకుండా ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు పాల్పడుతుందన్నారు . సామాన్య ప్రజానీకం అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తూ ఉంది. ఈ ప్రాంతంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దేశంలోని అనేక రాష్ట్రాలవారు నివసించు చున్నారని శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని సక్రమ, సత్వర, సానుకూల చర్యలు చేపట్టి పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలని సైబరాబాదు పోలీసు కమిషనర్ అవినాష్ మహంతికి శేరిలింగంపల్లి మునిసిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విజ్ఞాపన పత్రం అందజేశారు.



## పండగలాంటి వార్త!

### - విశాఖపట్నం సంబరాలకు సిద్ధం
### - సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు తుది ఆమోదం!




పొలిటికల్ పవర్ అండ్ పీవీ టీవీ : ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో - యామల రామమూర్తివిశాఖ ప్రజల దశాబ్దాల కలను నిజం చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే రంగంలో సరికొత్త శకాన్ని ప్రారంభించనున్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్ (%ూజశీ=%) ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఇప్పుడు కీలక దశకు చేరుకుంది! జనవరిలో పంపిన సవరించిన డీపీఆర్ (%ణమ్శిఅశ్రీవస ్రాతీశీయవష్ =వజూశీతీ%) కు రైల్వే బోర్డు ఎట్టకేలకు తుది ఆమోదం తెలిపింది. దీంతో విశాఖ కేంద్రంగా నూతన రైల్వే జోన్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఇది రాష్ట్రానికి, ముఖ్యంగా విశాఖపట్నానికి ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుంది!ఆంధ్రప్రదేశ్‌కు కీలక మైలురాయి: ప్రత్యేక జోన్ ప్రయోజనాలు!సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్‌కు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి:ఉద్యోగాల బదిలీలు:లి రైల్వే ఉద్యోగులకు రాష్ట్రంలోనే అవకాశాలు మెరుగుపడతాయి.మౌలిక వసతుల అభివృద్ధి:లి జోన్ పరిధిలోని డివిజన్లలో రైల్వే మౌలిక సదుపాయాలు గణనీయంగా అభివృద్ధి చెందుతాయివిశాఖకు ప్రాధాన్యం:లి పోర్ట్ సిటీ అయిన విశాఖపట్నానికి రైల్వే కార్యకలాపాల్లో మరింత ప్రాధాన్యం దక్కుతుంది.కనెక్టివిటీ మెరుగుదల:లి రైల్వే నెట్‌వర్క్ విస్తరణతో రాష్ట్రంలో కనెక్టివిటీ పెరుగుతుంది. సవరించిన డీపీఆర్‌కు గ్రీన్ సిగ్నల్: ఏం మారనుంది?రాష్ట్రంలోని గుంటూరు, గుంతకల్, విజయవాడ మరియు విశాఖ డివిజన్లు ఈ కొత్త జోన్ పరిధిలోకి రానున్నాయి. వీటి మౌలిక వసతులు, సిబ్బంది కేటాయింపులపై రూపొందించిన సవరించిన డీపీఆర్‌కు కేంద్రం అనుమతి ఇచ్చింది.లిసిబ్బంది బదిలీలు: ప్రస్తుతం సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలో ఉన్న పలు ఆస్తులు, పోస్టులు మరియు ఉద్యోగులను సౌత్ కోస్ట్ జోన్‌కు బదిలీ చేయడానికి రైల్వే బోర్డు లిగ్రీన్ సిగ్నల్లి ఇచ్చింది. ఇది ఉద్యోగులకు స్థానికతకు ప్రాధాన్యత ఇస్తుంది.లిఅదనపు నిధుల ప్రతిపాదన:లి కొత్త జోన్ నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయల కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన లిరూ. 200 కోట్ల అదనపు నిధుల ప్రతిపాదనను‌లి రైల్వే బోర్డు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. లిపోస్టుల కేటాయింపు:లి రైల్వే బోర్డు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జనరల్ మేనేజర్ (%+వీ%) స్థాయి పోస్టు మినహా, ఇతర గెజిటెడ్, నాన్-గెజిటెడ్ పోస్టులు కొత్తగా సృష్టించబడవు. ఇప్పటికే ఉన్న ఉద్యోగులనే బదిలీ చేసి, అందుబాటులో ఉండే మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కేంద్రం దిశానిర్దేశం చేసింది.ఉద్యోగుల సంక్షేమం: బోర్డు స్పష్టత! సిబ్బంది కేటాయింపు విషయంలో రైల్వే బోర్డు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చింది. పనిచేస్తున్న డివిజన్‌లోనే సిబ్బంది కొనసాగాలని, ఎవరూ బలవంతంగా వేరే ప్రాంతానికి పంపబడకూడదని బోర్డు స్పష్టం చేసింది. ఉద్యోగుల సీనియారిటీ, స్థానికతకు అనుగుణంగా విభజన ప్రక్రియ జరుగుతుందని భరోసా ఇచ్చింది.ప్రధాన కార్యాలయం, నియామకాలు: భవిష్యత్ కార్యాచరణ!విశాఖపట్నం నుంచే కొత్త జోన్ పనులు కొనసాగుతాయి. ప్రధాన కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన సిబ్బందిని ఇప్పటికే డీపీఆర్‌లో ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. ఇక జీఎం (%+వీ%) పోస్టుకు కూడా అధికారిక ఆమోదం లభించడంతో, త్వరలోనే కీలక నియామక ప్రక్రియ మొదలయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ కీలక నిర్ణయం విశాఖపట్నం ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరింత ఊతమిస్తుంది అనడంలో సందేహం లేదు!

## పందలపాక ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈవో

పొలిటికల్ పవర్ న్యూస్ అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి జూలై 24: తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ను తూర్పుగోదావరి జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి సందర్శించారు.

10వ తరగతి విద్యార్థులతో బోధనా అంశాలపై చర్చించి ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు, అనంతరం విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు సంబంధించి ఏ విధంగా ముందుకు వెళ్లాలో విద్యార్థులకు సూచనలు సలహాలు అందజేశారు. పాఠశాల పనితీరును ప్రధానోపాధ్యాయులు మరియు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు ఆయనకు తెలియజేశారు. పందలపాక ఉన్నత పాఠశాల పనితీరు పట్ల వాసుదేవరావు ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులను అభినందించారు.

ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ సాధారణ పర్యవేక్షణలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలంలో పందలపాక ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగిందని ఇక్కడ పాఠశాల అన్ని రంగాలలో ముందు ఉండడం ఆనందంగా ఉందని, విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాటించవలసిన వివిధ అంశాలను పరిశీలించి సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ప్రతి ఒక్కరు బాధ్యతగా విద్యార్థుల శ్రేయస్సుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## జర్నలిస్టులకు గుడ్ న్యూస్.

### తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన
### వచ్చే వారం జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు..



శేరిలింగంపల్లి జూలై 24 పొలిటికల్ పవర్ న్యూస్.జర్నలిస్టులకు సంబంధించి కీలకమైన మూడు ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు ఇస్తామని ప్రకటించారు. గురువారం, ఖమ్మం జిల్లాలోని వైరాలో టీయూడబ్ల్యూజే,ఐజేయూ 4వ జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డులు: మంత్రి పొంగులేటి..వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో యూనియన్ నాయకులతో చర్చించి ఫైనల్ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత వెంటనే హెల్త్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి సుప్రీంకోర్టులో ఉండటంతో న్యాయ నిపుణులతో చర్చించి ఎలాంటి ఆటంకం కలగకుండా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని మాటిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఉద్ఘాటించారు. జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు..

## మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు,



శేరిలింగంపల్లి జులై 24 పొలిటికల్ పవర్ న్యూస్,బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా పాపిరెడ్డి కాలనీలో గురువారం ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి అనంతరం విద్యార్థులకు నోటుబుక్ లు పంపిణీ చేశారు. అనంతరం లింగంపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. కేటీఆర్ జన్మదిన సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో వచ్చేది బి ఆర్ ఎస్ పార్టీ కి ప్రజలు బ్రహ్మ రథం పడతారని కాంగ్రెస్ కి ఒక్క సీటు కూడా దక్కకుండా చూసుకుంటామని రామన్న చేసిన మంచి పనులు మా తెలంగాణ ప్రజలు గుర్తుకు పెట్టుకుని తెలంగాణలో ఎక్కడ చూసిన ప్రతి గల్లీలో ప్రియతమ నాయకులు కె.టి.ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు,రవి కుమార్, గడ్డం శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్,శ్రీకాంత్ యాదవ్,వెంకట్ రెడ్డి, స్వామీనాతన, స్వామి, వెంకటేష్ యాదవ్, సురేష్ యాదవ్, గంగాధర్ గౌడ్, మున్నా, నవీన్ గౌడ్,సురేష్, మహేష్, శ్రీశైలం, ప్రవీణ్, అనిత, దివ్య, రమాదేవి, స్వరూప నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## బిక్కవోలులోని ప్రముఖ ఆలయాలును సందర్శించిన రాష్ట్ర టూరిజమ్ శాఖ అధికారులు

పొలిటికల్ పవర్ న్యూస్ అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి జూలై 24: తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు లోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన లక్ష్మి గణపతి ఆలయం,గోలింగేశ్వర ఆలయాలును అలానే మామిడాడలోని కోదాండరామాలయాం,సూర్యనారయణ మూర్తి ఆలయాలును రాష్ట్ర టూరిజమ్ శాఖ బృందం గురువారం నాడు సందర్శించారు.వారితో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని ఆలయాల అభివృద్ధి గురించి చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టెంపుల్ టూరిజమ్ శాఖ ద్వారా ప్రముఖ ఆలయాలైన లక్ష్మిగణపతి,గోలింగేశ్వర,మామిడాడలోని సూర్యనారయణమూర్తి,కోదండరామాలయాలును టూరిజమ్ శాఖ ద్వారా అభీవృద్ధి చేయమని ఎంపి పురేంధశ్వరితో కలిసి టూరిజమ్ శాఖ మంత్రి ని కోరడం జరిగిందని అందుకు ఆయన ఆదేశాలుతో రాష్ట్ర టూరిజమ్ శాఖ అధికారులు నేడు ఆలయాలును సందర్శించి తగీన ప్రతిపాదనలును సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు.దీని ద్వారా ఆలయాలు అభివృద్ధి చెందడమే కాకుండా టూరిజమ్ శాఖ ద్వారా నాలుగు ఆలయాలును ఒకే తాటి క్రిందకు తేచ్చి ఆలయాలుతో పాటు ప్రాంతాలును సమానంగా అభివృద్ధి చేయవచ్చుని తెలిపారు.





ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజమ్ శాఖ అధికారులు,మండల అధికారులు,ఆలయ ఈవో మరీయు కూటమి నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ఆదుకోవాలని బహుజన కార్మిక సంఘం నాయకులు సుద్దాల సురేష్ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

'పొలిటికల్ పవర్ %ఉ% పిఎన్9 టీవీ హైదరాబాద్ బ్యూరో కే బాలు.! శ్రీయుత గౌరవనీయులైన %ూ% రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం హైదరాబాద్ తెలంగాణ తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారానికై విన్నపం

గౌరవ ముఖ్యమంత్రి మీరు ఇచ్చిన ప్రతి ఆదేశాన్ని ఆర్టీసీ కార్మికులు చూచా తప్పకుండా అమలు చేస్తూ వస్తున్నారు మీరు కార్మికుల కోసం పోరాటం చేసిన వారుగా మీకు గుర్తింపు ఉన్నది కావున కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి సమస్యల్ని పరిష్కరించాలని 40000 కార్మికుల కుటుంబాలు దాదాపుగా 18 నెలల నుంచి వేచి చూస్తున్నారు మేము మిమ్మల్ని కోరుకునేది మీరు ప్రజా పాలన ప్రభుత్వం అని చెబుతూ ప్రజలకు మంచి పాలన అందిస్తున్న సందర్భంలో ప్రజల్లో మమ్మలను కూడా ఒకరిగా భావించి మాకు ఇచ్చినటువంటి మాట నిలబెట్టుకోవాలని కార్మికులు భావిస్తున్నారు మీరు ఇచ్చిన మహాలక్ష్మి స్కీం ని బుజస్కంగాలపై వేసుకొని మీకు ఎక్కడ ఎటువంటి చెడు పేరు రాకుండా ఇంప్లిమెంట్ చేస్తున్న కార్మికులని కాపాడవలసిందిగా వారికి రావాల్సిన బకాయిలని చెల్లించాలని ఆర్టీసీలో ఎలక్ట్రానిక్ బస్సులని తీసుకున్నందుకు సంతోషంగా ఉంది కానీ ఆ బస్సులను ప్రభుత్వం ద్వారా ఆర్టీసీకి ఇప్పించాలని కోరుకుంటున్నాము తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా రిక్రూట్మెంట్ ఆర్టీసీ ద్వారానే చేయించాలని తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు



యువతి యువకులు ఉన్నారు కాబట్టి వారికి అవకాశం కల్పించాలని ఆర్టీసీలో దాదాపుగా 16,000 మంది రిటైర్మెంట్ అయినప్పటికీ వారి ప్లేస్ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక రిక్రూట్మెంట్ చేయలేదు మరియు ఆర్టీసీలో కన్సాలిడేటెడ్ పీకింద తీసుకున్నటువంటి స్టాఫ్ చిల్డ్రన్స్ ని నెలకు20600వేల రూపాయలు ఉద్యోగాలు చేస్తున్న మాట వాస్తవం ఆర్టీసీలో కార్మికులు రిటైర్మెంట్ కావడం వల్లపని భారం పెరిగి కార్మికులు మహిళలు పురుషులు అనకుండ 10 గంటలు 12 గంటలు చేస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నటువంటి సందర్భాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను మీరు కార్మికులపై దయ ఉంచి మా సమస్యల్ని పరిష్కారం చేస్తారని రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల తరఫున మీకు విజ్ఞప్తి చేస్తున్నాం

మిమ్మల్ని కలవడానికి ఎన్నిసార్లు అపాయింట్మెంట్ అడిగినా కూడా మాకు ఇవ్వడం లేదు దయచేసి మీరు చొరవ తీసుకొని ఒక్కసారి మిమ్మల్ని కలిసి అవకాశం కల్పించాలని కోరుకుంటున్నాంఇట్లు మీ విధేయుడు సుద్దాల సురేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోంది.- మాజీ ఎమ్మెల్యే, అనపర్తి నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త డాక్టర్ సూర్యనారయణరెడ్డి

పొలిటికల్ పవర్ న్యూస్ అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి జూలై 04: వైయస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి కి పెరుగుతున్న ప్రజాధరణను చూసి తట్టుకోలేని కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులతో రాజకీయ డైవర్షన్ కు పాల్పడుతోంది అని ఆయన



విమర్శించారు.రాజంపేట పార్లమెంట్ సభ్యులు, పెదిరెడ్డి మిథున్ రెడ్డి పై పెట్టిన లిక్కర్ కేసు పూర్తిగా నిరాధారమైనది, ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు కుట్రలో భాగం అని సిట్ను ప్రజల దృష్టిని మళ్లించేందుకు, తమకు నచ్చని నాయకులపై రాజకీయ కక్షసాధనకు ఓ ఆయుధంగా వాడుకుంటున్నారు, ఇప్పటివరకు పెట్టిన ఏ ఒక్క కేసులోనూ సరైన ఆధారాలు లేవు. వేసిన ఆరోపణలు కూడా న్యాయ పరంగా నిలదొక్కుకునే స్థాయిలో లేవు. ఈ మొత్తం వ్యవహారం రాజకీయ ప్రేరణతో సాగుతోందని ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోంది అని ఆయన తెలియజేసారు.

# రాష్టంలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

జూలై 24 పొలిటికల్ పవర్ న్యూస్ 9టీవి తెలంగాణ స్టేట్ బ్యూరో కుసుపల్లి సతీష్ పొలిటికల్ పవర్ న్యూస్ నైన్ టీవి హైదరాబాద్: భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని సూచనలు గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశాలు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి.



# రామవరంలో ఘనంగా సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి

**- కాటన్ దొర డెల్టా ప్రజలకు కనిపించిన దైవం: అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి**

పొలిటికల్ పవర్ న్యూస్ అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి జూలై 24:గోదావరి డెల్టా ప్రాంత ప్రజల పాలిట దైవంగా గుర్తింపు పొందిన బ్రిటిష్ ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి రామవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

వైఎస్సార్సీపీ తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి పాల్గొని కాటన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ –

"బ్రిటిష్ ఇంజనీర్గా ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించిన కాటన్ దొర గోదావరి జిల్లాల చరిత్రను మారుస్తూ, సాగునీటి విప్లవానికి నాంది పలికారు. అప్పటిదాకా కరువు కాటకాలతో కొట్టుమిట్టాడుతున్న డెల్టా ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చిన మహనీయుడు. ఆయన చేసిన సేవలు మరువలేనివి. ప్రజల హృదయాల్లో దేవుడిగా కొలువై ఉన్న కాటన్ దొరను ప్రతి సంవత్సరం స్మరించుకోవడం మన బాధ్యత" అన్నారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ సి



మాజీ చైర్మన్ గుడిమెట్ల వెంకటరెడ్డి, గ్రామపంచాయతీ సభ్యులు కర్రి రామచంద్రారెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి పద్మావతి, పార్టీ నాయకులు కర్రి గాంధీ రెడ్డి, అప్పారావు, కర్రి గోపాలరెడ్డి, నల్లమిల్లి అచ్చిరెడ్డి, టేకి రాఘవ, కొవ్వూరి ఆదిరెడ్డి, నల్లమిల్లి ఆదినారాయణ రెడ్డి (బాబ్జి), చింతా ప్రభాకరరెడ్డి, పులగం శివారెడ్డి, తమలంపూడి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల లింక్ రోడ్లన్నీ పూర్తి చేస్తాంఖమ్మం రూరల్ మండలం పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు

పొలిటికల్ పవర్ %ఉ% పిఎన్9 టీవీ ఖమ్మం జిల్లా బ్యూరో ఎన్ రమేష్ బాబు! ఖమ్మం రూరల్ : గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణాలన్నీ పూర్తి చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో గురువారం పర్యటించి పలు రహదారుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. గోళ్లపాడు నుండి రామన్నపేట వరకు రూ. 3.52 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, పల్లెగూడెం – మంగళగూడెం ఆర్%ఆర్%బి రోడ్డు నుండి ఊటవాగు తండా వరకు రూ. 75 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పునఃనిర్మాణం పనులకు, మంగళగూడెం నుండి సర్వే నెం. 272 వరకు రూ.1.65 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణం, కొత్తూరు నుండి లకావత్ తండా వరకు రూ.2.20 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... పాలేరు నియోజకవర్గంలో బురద లేని అంతర్గత రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా కొనసాగిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. రూ. 22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం రూ. 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మంజూరు చేశామన్నారు. ఒకింక మూడు విడతలుగా ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఎవ్వరు అధైర్య పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 10 వేల నుంచి రూ. 12 వేల రూపాయలకు పెంచి, రైతుల ఖాతాల్లో



జమ చేశామన్నారు. ఎన్నో కార్యక్రమాలు అమలుచేసి, అర్హులకు అందజేస్తున్నామని, ఇంకనూ చేయాల్సివుందని ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, డిఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు



# ఢిల్లీకి చేరిన బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లు

జూలై 24పొలిటికల్ పవర్ న్యూస్ నైన్ టీవీ తెలంగాణ స్టేట్ బ్యూరో కుసుపల్లి సతీష్ పొలిటికల్ పవర్ న్యూస్ నైన్ టీవీ హైదరాబాద్, జులై 24: తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందిన 42 శాతం బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లు ఆర్డినెన్స్




గురువారం కేంద్ర హోం మంత్రిత్వశాఖకు చేరింది. న్యాయ సలహా కోసం హోమ్ శాఖకు ఆర్డినెన్స్ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పంపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్పై ఇప్పటికే అడ్వకేట్ జనరల్తోపాటు పలువురు సీనియర్ న్యాయవాదులతో గవర్నర్ చర్చించారు. అనంతరం ఈ బిల్లును కేంద్రానికి ఆయన పంపారు. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందిన ఈ బిల్లు.. గత మూడు వారాలుగా గవర్నర్ వద్ద ఉన్న సంగతి తెలిసిందే.ఆ క్రమంలో ఈ బిల్లుపై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేశారు. వాటిని అడ్వకేట్ జనరల్తోపాటు సీనియర్ న్యాయవాదులు నివృత్తి చేశారు. అనంతరం కేంద్రానికి పంపారు. అయితే గతంలో సుప్రీంకోర్టు సైతం 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదంటూ ఇచ్చిన తీర్పును ఈ ఆర్డినెన్స్ ఉల్లంఘించినట్లు అవుతుందా? లేదా? అంటూ గవర్నర్ అనుమానం వ్యక్తం చేశారు. అందులో భాగంగా న్యాయ సలహా కోసం కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖకు ఈ ఆర్డినెన్స్ పంపారు. ఇక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అంశంలో.. రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కొన్ని అధికారాలను కేటాయించింది. దీంతో రిజర్వేషన్లు పెంచుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది.మరో వైపు సెప్టెంబర్ 30వ తేదీ లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా బిల్లు ఆమోదం పొందితే.. వీటిని ఎన్నికల్లో అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తుంది..

పొలిటికల్ పవర్


# సర్ ఆర్థర్ కాటన్ దొర విగ్రహానికి నివాళులు ఆర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

పొలిటికల్ పవర్ న్యూస్ అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి జూలై 24: తూర్పుగోదావరిజిల్లా అనపర్తి మండలం రామవరం గ్రామంలో ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించి ఉభయగోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసిన దర్శనికుడు,అపర భగీరథుడు సర్ అర్థర్ కాటన్ దొర వర్ధంతి సందర్బంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి నివాళులు ఆర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సముద్రంలోకి వృధాగా పోతున్న నీరుని ఒడిసి పట్టుకుని ధవళేశ్వరంలో ఆనకట్ట నిర్మించి ఉభయగోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసిన దర్శనికుడు, అపర భగీరథుడు సర్ అర్థర్ కాటన్ దొర అని వారిని మనందరం స్మరించుకోవడం భావితరాలుకు వారి గొప్పదనాన్ని తెలియజేప్పడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,అనపర్తి మండలం కూటమి నాయకులు, రామవరం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అన్ని జన్మల కన్నా మానవ జన్మ ఎంతో ఉత్తమమైనది,

## భక్తిశ్రద్ధలతో శ్రీ మహానంద మలికిదేశిక స్వాములవారి అమావాష్య పూజలు,

## మానవుడు అధిక ఆశలో బడి పోరాటం చేసేవాళ్లకు ఆశ ఆనందాన్నిపొందనివద్దు,

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక వైపు అడుగులు వేయ్యాలి,

## ఆచాల గురు ఆశ్రమం పీఠాధిపతులు, వనపర్తి జిల్లా అధ్యక్షులు ధూపం సాంభశివుడు,

పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో. 84 లక్షల జీవరాశుల్లోకెల్లా మానవ జన్మ ఎంతో ఉత్తమమైనదని, మానవులు అధిక ఆశలోబడిపోరాటంచేసేవాళ్లకుఆశఆనందాన్నిపొంద నివ్వదని, అలాంటి సమయంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక వైపు అడుగులు వేయ్యాలని , శ్రీ మహానంద మలికిదేశిక స్వాములవారి ఆచాల గురు ఆశ్రమం పీఠాధిపతులు, వనపర్తి జిల్లా అధ్యక్షులు ధూపంసాంభశివుడు అన్నారు.గురువారం వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని వడ్డేవాట రోడ్డులో గల శ్రీ బ్రహ్మంగారి మఠం దగ్గర గలశ్రీ శ్రీ మహానంద మలికిదేశిక స్వాములవారి అచలగురు ఆశ్రమం లో అమావాష్య సందర్భంగా శ్రీ మహానంద మలికిదేశిక స్వాములవారి ఆచాల గురు ఆశ్రమం పీఠాధిపతులు, ఆచాల గురు సంప్రదాయం వనపర్తి జిల్లాఅధ్యక్షులు







ధూపంసాంభశివుడు ఆధ్వర్యంలో శ్రీ మహానంద మలికిదేశిక స్వాములవారి అచలగురు ఆశ్రమం లోఉదయం8గంటలనుండిమద్యానం12గంటలవర కుబృహస్పత్తిహెూమము,శ్రీ మహానందమలకిదేశికస్వాములవారిగురు పూజ,పంచమృతాలతోఅబిషేకం,ధూపదీపనైవేద్యాల తోమహామంగళహారతిభజనకార్యక్రమం నిర్వహించారు.అనంతరం అన్నదాతలు తక్కాశీల గ్రామం, పూజరి వెంకట్రాముడు, యెలిశెట్టి విశ్వనాథం శెట్టి వారి కుమారుడు లక్ష్మయ్య శెట్టి ప్రతి అమావాష్యకుఅన్నదాతలువారిచే అన్న దానకార్యక్రమం నిర్వహించారు. అనంతరం వేద గురువులద్వారా వేదాంత మహాసభా లో ఆచాల గురు సంప్రదాయం వనపర్తి జిల్లా అధ్యక్షులు ధూపంసాంభశివుడు మాట్లాడుతూ మానవులుసంసారమన్నే సాగరంలో పడి భక్తి మార్గంలో నడవ లేక కొట్టు మెట్టు ఆడుతూ తనుక లాడుతున్నారని అన్నారు. ముందు నీవు ఎవ్వరు ఎక్కడ నుంచి వచ్చవని తెలుసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు,గురువులు, దైవముతో సమానమని అన్నారు. చిన్నప్పుడు విద్యార్థులు పాఠశాలకు వెళ్లినప్పుడు గురువు దగ్గర విద్య నేర్చుకోవడానికి ఎంతో వినియంతో క్రమ శిక్షణతోనడుచుకున్నప్పుడే విద్యా లభిస్తుందని, శిష్యుడు గురువు దగ్గర వినయ విధేయతతో నడుచుకుని గురుసేవ భావములో నడుచుకున్నప్పుడే గురువు యొక్క సారాంశం లభిస్తుందని ఆయన అన్నారు.అనంతరం సాయంత్రం 5గంటల వరకు భజన కార్యక్రమం నిర్వహించారు.కొత్తకోట పట్టణ గురుదత్త దేవాలయంవ్యవస్థాపకులు వెంకటరమణయ్య శెట్టి సుగుణమ్మ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా మిత్ర కంటి హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి పరీక్షలు, బీపి, షుగర్ పరీక్షలు ఉచితముగా నిర్వహించారు. కొత్తకోట, ముమ్మళ్లపల్లి, ఆమడబాకుల, బూతుకూరు, వనపర్తి,చాకలిపల్లి,ఉంద్యాల,వింజమురు,విరయప ల్లి, మహబూబ్నగర్ గ్రామాలద్వారావచ్చినభక్తులుఘనంగా భజనకార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో అచల గురు సుజ్ఞానంద గురుగీత మందిర%శీ% గద్వాల జిల్లా ధరూర్ మండలం కొత్తపాలెం గ్రామం నిర్మలానంద టి.నరసింహులు స్వామి,ఆచల గురు ఆశ్రమంపీఠాధిపతులు, ఆచల గురు సంప్రదాయం వనపర్తి జిల్లా అధ్యక్షులు ధూపం.సాంభశివుడు, అచల పరిపూర్ణ పీఠాధిపతి చిన్న కుమారులు అక్బర్ మహబూబ్నగర్, ఆచల నిరంజన్ రాములు,వివేకానందధూపం.ఈశ్వర్,నిర్మల అచల రాజయోగి కడమంచి కృష్ణయ్య,చిట్టిబాబు,శ్రీనివాసులు,కుమార స్వామి,ఎర్రబండలయ్య,శంకరయ్య,బడలయ్య,బండె న్న,ఈశ్వర్,కరుణాకర్ఎల్లస్వామి,కృష్ణయ్య,బండల య్య,విజయ్,లక్మన్, శివరములు,మహిళలు, భక్తులు తదితరులు హాజరయ్యారు.

# ప్రిన్సిపాల్ నిర్లక్ష్యానికి నిదర్శనం

## కొత్తగా నిర్మించిన ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు నీల ఇక్కట్లు



అశ్వారావుపేట పొలిటికల్ పవర్ న్యూస్ (ఆర్సి కారం వెంకటేష్ ):జులై 24: ములకలపల్లి మండలంలో మూకమామిడిలో ఉన్న ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈరోజు ఉదయం నీటి సరఫరా లేకపోవడంతో కనీసం కాలకృత్యాలు తీర్చుకోవడానికి కూడా నీళ్లు లేవని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం పూట నీళ్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.. సమయానికి భోజనాలు అందించడం లేదు.అందించే భోజనం నాణ్యతగా లేదు.. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అక్కడ ప్రిన్సిపల్ పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. తమ సమస్యలు బయట చెబితే ప్రిన్సిపల్ టార్గెట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్.సి.ఓ. వంటి ఉన్నతాధికారులు తక్షణమే ఏకలవ్య పాఠశాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేసి, సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాలను సద్వినియోగం చేసుకోండి

## - సిర్పూర్ శాసనసభ్యులు



పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూలై,25. సిర్పూర్(టి) మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రోజున 18 మందికి కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ఆడపిల్లల పెళ్లి కోసం మంజూరు చేస్తుందని తెలిపారు.ఈ పథకంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు.ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో ఏ సమస్య ఉన్న తనకు కానీ, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రహీముద్దీన్,ఎంపీడీఓ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ కమలాకర్,భాజపా మండల అధ్యక్షురాలు లావణ్య, సత్యనారాయణ,నాని, అశోక్, మామిడి బాలాజీ,కుమార స్వామి,అశోక్ ఆర్య, రాజశేఖర్,మహేష్, ప్రశాంత్,సాయి,జావిద్ అహ్మద్ పాల్గొన్నవారు.

# సిర్గాపూర్ మండల కేంద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

పొలిటికల్ పవర్ కామారెడ్డి జిల్లా స్టాఫ్ బ్యూరో బషీర్ సిర్గాపూర్ మండల కేంద్రంలో డైనమిక్ లీడర్ మాజీ ఐటి పురపాలక శాఖ మంత్రి ప్రస్తుత రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి జన్మదిన సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ పాటిల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు యాదవరావు గారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి ప్రతిరూపం, ప్రజాసేవే పరమవాదిగా,తెలంగాణ ప్రగతి లక్ష్యంగా సాగిన నాయకుడు అలాగే యువతకు ఆదర్శప్రాయమైన నాయకుడు, దార్శనికతతో తెలంగాణను గ్లోబల్ హబ్ గా తీర్చిదిద్దిన మార్గదర్శి,తెలివితేటలతో వాగ్దాటి తో ప్రపంచ వేదికలపై తెలంగాణ ప్రతిష్టను మరింత మెరుగుపరిచిన మేధావి కేటీఆర్ గారు అని కొనియాడారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మరియు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రజల సేవలో నిత్యం ప్రభావవంతంగా నిలవాలని మనస్పూర్తిగా ఆంక్షిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు బాలాజీ,రవీందర్ రావు,మండల యూత్ అధ్యక్షుడు రాజా గౌడ్,వార్డు మెంబర్ రమేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజుల్ సెట్,రహిమాన్, గంగారం, సాయిలు,జబ్బర్,పండరి, మైను,మహ్మద్ హుస్సేన్, తదితరులు ఉన్నారు.






# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూలై,25. వాంకిడి మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్, మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ జాబురె పేంటు,వాంకిడి మాజీ సర్పంచ్ బండే తుకారం,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెట్కార్ వినోద్, అశు తోష్,రాకేష్, సంతోష్,రఘు, తదితరులు పాల్గొన్నారు..



# గురువారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గాంధారి మండలంలో విస్తృతంగా పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ తో పాటు ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి పాల్గొన్నారు.




పొలిటికల్ పవర్ కామారెడ్డి జిల్లా స్టాఫ్ బ్యూరో బషీర్ తిప్పారం వాగుపై గల లో లెవెల్ బ్రిడ్జిని అధికారులతో కలిసి పరిశీలించారు. గత సంవత్సరం అధిక వర్షాలు కురిసినప్పుడు లో లెవల్ బ్రిడ్జి పై నుండి వరద నీరు ప్రవహించి రాకపోకలకు ఇబ్బంది అయినా దృశ్య ఈసారి ముందు జాగ్రత్తగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలపై అధికారులకు ఆదేశించారువాగులో ఉన్న చెత్త చెదారం, బురదను తొలగించి వాగులో పైనుండి వచ్చే వర్షం నీరు కిందికి సాఫీగా వెళ్లేలా చూడాలని అన్నారు. అదేవిధంగా అధికంగా వర్షాలు కురిసినప్పుడు జిల్లాలో గుర్తించిన 38 ప్రాంతాలు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 12 ప్రాంతాలు ఉన్నాయని వాటితో పాటు బ్రిడ్జిలు, రోడ్లపై నుండి వరద నీరు ప్రవహించే ప్రాంతాలను గుర్తించి ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసి వాగులకు ఇరువైపులా బారికేడింగ్ చేయాలని అన్నారు. రెవెన్యూ పంచాయతీ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ పోలీస్ శాఖ వారు బృందం ఏర్పాటు చేసుకొని కోఆర్డినేషన్తో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

గాంధారి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ఆకుల బాలయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలోపరిశీలించారు. పిల్లర్స్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయినందున మిగతా నిర్మాణం కూడా వేగవంతం చేయాలని లబ్ధిదారుకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఎక్కడ కూడా ఇసుక మరియు మొరం సమస్య లేదని ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యతగా ఇండ్లను నిర్మించుకొని త్వరగా గృహప్రవేశాలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను ప్రారంభించడానికి డబ్బులు ఇబ్బందిగా ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందస్తు రుణం అందించాలని లబ్ధిదారులు ఐకెపి గ్రూపులో లేకపోతే గ్రూపులో చేర్చి మరీ రుణాలను అందించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి మరియు ఏఈ హౌసింగ్ స్వర్ణలతను ఆదేశించారగాంధారి ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ రిజిస్టర్ ను, ఆసుపత్రిలో పారిశుద్ధ్యం తీరును పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలు చేస్తున్నందుకు వైద్యాధికారులను అభినందించారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి గైనకాలజిస్ట్ డాక్టర్ ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇది వ్యాధులు అధికంగా వ్యాపించే సమయమని సాధారణంతో పోలిస్తే ఈ సమయంలో 20% అధికంగా రోగులు ఈ ఆస్పత్రికి వస్తున్నారు కాబట్టి వైద్యాధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సమయంలో జ్వరం వాంతులు విరేచనాలతో ఎక్కువమంది రోగులు వస్తారని అవసరమైన అన్ని మందులను ముందస్తు స్టాక్ పెట్టుకోవాలని అన్నారు. ఆస్పత్రి మరియు ఆస్పత్రి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన వారికి రక్త మూత్ర పరీక్షలు నిర్వహించి వైద్యం అందించాలని అన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ను ఆసుపత్రికి అనుసంధానించి శుద్ధమైన నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ ఏఈ ని ఆదేశించారు, ఆస్పత్రి ఆవరణలో గల పిచ్చి మొక్కలను చెత్త చెత్తారం తొలగించి శుభ్రపరచాలని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు. టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా అదే విధంగా ఆసుపత్రి ఆవరణ చాలా విశాలంగా ఖాళీగా ఉన్నందున వెంటనే వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలను నాటి వాటి సంరక్షణ చేపట్టాలని ఎంపీడీవో రాజేశ్వర్ ను ఆదేశించారు. గాంధారి సామాజిక ఆసుపత్రిలో వైద్యులు, మందులు అందుబాటులో ఉన్నాయని ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని వైద్య సేవలు పొందాలని ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ విజయలక్ష్మి, వైద్యులు సంగీత్ కుమార్, ప్రసన్న, సుదీప్ తదితరులు ఉన్నారు. జిల్లా కలెక్టర్ గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో కలిసి వనమహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటారు. కళాశాల ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వర్షపు నీటి గుంట నిర్మాణాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాల మరమ్మత్తులు, పెయింటింగ్, విద్యుత్ మరమ్మతు, త్రాగునీరు ఏర్పాటు కోసం 22 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని వెంటనే వాటితో పనులు ప్రారంభించి నాణ్యతగా పనులు పూర్తి చేయాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అధిక సంఖ్యలో విద్యార్థులు అడ్మిషన్ పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కళాశాలకు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు రావడానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం సరిగా లేదని విద్యార్థులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా విద్యార్థులు ఏయే గ్రామాల నుండి కాలేజీకి వస్తున్నారో వివరాలను అందించాలని కాలేజ్ ప్రిన్సిపాల్ గంగాధర్ ను ఆదేశించారు. టీఎస్ ఆర్టీసీ వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ జిల్లా అధికారి షేక్ సలాం, డిఆర్డీఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ గాంధారి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టోర్ రూమ్ ను, మెనూ షార్టును పరిశీలించి ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని వేడివేడిగా వండి వడ్డించాలని విద్యాలయ ప్రత్యేక అధికారి శిల్పను ఆదేశించారు. వర్షాకాలం కాబట్టి విద్యాలయ ఆవరణలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలు ఉంటే పాములు తేళ్లు వచ్చే విద్యార్థులకు హాని చేసే అవకాశం ఉంటది కాబట్టి పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన ఉచిత విద్య భోజన వసతి ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. చివరిగా మండలంలో గల రెవెన్యూ మరియు ఫారెస్ట్ వివాదంలో ఉన్న భూములను రెవెన్యూ మరియు ఫారెస్ట్ అధికారులతో కలిసి సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ రేణుక చౌహాన్ ను ఆదేశించారు.

# కొత్తకోట పట్టణ కేంద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి



పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో.ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదినం సందర్భంగా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశానుసరం కొత్తకోట పట్టణ చౌరస్తాలోబీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ బాణాసంచాలు కాలుస్తూ,కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ జీ. వామన్ గౌడ్ మాట్లాడుతూ సందర్భం ఏదైనా,అంశం ఏదైనా సంపూర్ణ అవగాహనతో ప్రజలకు అర్థమయ్యేలా వివరించగలిగే నైపుణ్యం కేటీఆర్ గారిదని,ఈ విజయాలే ఇలాంటి ఐటీ శాఖ మంత్రి తమ రాష్ట్రానికి ఉండాలని ఆయా రాష్ట్రాల యువత,ప్రజలు ఆకాంక్షిస్తుండటం,కేటీఆర్ లాంటి విజన్ ఉన్న నాయకుడు రాష్ట్రానికే కాదు,దేశానికి కూడా అవసరమని గతంలో కేంద్రమంత్రి పీయుష్ గోయల్ స్వయంగా చెప్పారంటే కేటీఆర్ గొప్పతనంఏమిటోఅర్థంచేసుకోవాలన్నారు.ఇలాంటి వ్యక్తే నేటి సమాజానికి, యువతకు ఆదర్శప్రాయుడిగా నిలుస్తారన్నారు.అధికార కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలు కోసం నిరంతరం ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉన్నారు. ప్రజల తరపున నిలబడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. కేటీఆర్‌ను ఎదుర్కోలేక కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన మీద,బీఆర్ఎస్ కార్యకర్తల మీద అక్రమ కేసులు పెడుతూ అణగదొక్కేందుకు ప్రయత్నిస్తుందన్నారు.కాంగ్రెస్ మోసాలను నిరంతరం ఎండగడుతూ తెలంగాణ సమాజాన్ని కేటీఆర్ జాగృతం చేస్తూ తెలంగాణ సాధనలో కేసీఆర్ ఒక తరానికి ఆరాధ్యుడైతే, తెలంగాణ ప్రస్తుత, భవిష్యత్తు తరాలకు కేటీఆర్ ఆదర్శంగా నిలుస్తారనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఉద్యమకారుడిగా, ప్రతిపక్ష నేతగా తనదైన శైలిలో రాణిస్తూ తెలంగాణ బ్రాండ్‌గా పేరుపడ్డ కేటీఆర్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ సుకేశ్ ని విశ్వేశ్వర్, మాజీ సి డి సి చైర్మన్ చెన్నకేశవరెడ్డి,టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బాబు రెడ్డి, జిల్లా నాయకులు నారామన్ అయ్యన్న, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు, విద్యార్థి విభాగం జిల్లా నాయకులు శ్రీనుజీ,మాజీ ఎంపిటీసి సత్యం యాదవ్,ఉద్యమకారులు అడ్వకేట్ నాగవర్ధన్ రెడ్డి,శాంతి రాజు,మాజీ కౌన్సిలర్లు పద్మ అయ్యన్న,ఖాజ మైనోద్దీన్,చింతలపల్లి సంధ్య రవీందర్ రెడ్డి,రాములు యాదవ్,మాజీ కో అప్షన్ సభ్యులు వసీమ్ ఖాన్,అద్వాని శ్రీనివాసులు,మాజీ మార్కెట్ డైరెక్టర్ తిమ్మన్న యాదవ్, మండల ఉపాధ్యక్షులు బాబా,పట్టణ మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ సాజీద్ అలీ,మైనార్టీ ఉపాధ్యక్షులు తాజ్, మండల యూత్ అధ్యక్షులు పసుపుల నెహ్రూ,మంద ప్రశాంత్,సోషల్ మీడియా వారియర్ నగేష్ రెడ్డి,మేఘారెడ్డి,నాగేంద్ర బాబు,15వ వార్డు యూత్ అధ్యక్షులు సాదిక్,చాంద్ పాషా, పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనుదారులుకు సంబంధించిన వివిధ రకాల పెన్షన్ జి.పి.ఎఫ్ అకౌంట్ కు సంబంధించిన పెండింగ్ సమస్యలు పరిష్కరణ

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,

పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో. పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరులో ఉన్న పెండింగ్ సమస్యలపై ఈ నెల 25 న మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పెన్షన్ అదాలత్,వర్క్ షాప్ నిర్వహణ నిర్వహించబడుతుందని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ పెన్షనుదారులుకు సంబంధించిన వివిధ రకాల పెన్షన్, జి.పి.ఎఫ్, అకౌంట్ కు సంబంధించిన పెండింగ్ సమస్యలు పరిష్కరించడానికి శుక్రవారం ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వర్క్ షాప్ నిర్వహించడంజరుగుతుందని ,ఉమ్మడి జిల్లాలోని అందరూ జిల్లా కలెక్టర్లు, సంబంధిత ఆడిట్ ఆఫీసర్లు, డ్రాయింగ్ ఆఫీసర్లు, కోశాధికారులు, అకౌంట్స్ మరియు ఆడిట్ జనరల్ అధికారులు ఈ వర్క్ షాప్ లో పాల్గొని పెన్షనుదారుల పెండింగ్ సమస్యలనుపరిష్కరించనున్నారు. అందువల్ల వనపర్తి జిల్లాలోని పెన్షదారులు ఎవరైనా వారికి సంబంధించిన పెన్షన్, జీపీఎఫ్ , అకౌంట్ కు సంబంధించిన సమస్యలు ఉన్న వారు తగిన రికార్డులు, ఆధారాలతో మహబూబ్ నగర్ లో నిర్వహించే వర్క్ షాప్ కు హాజరు కావాలని తెలిపారు. అదేవిధంగా తమ కార్యాలయానికి సంబంధించి పెన్షన్ పెండింగ్ సమస్యలు ఉన్న డ్రాయింగ్ అధికారులు వర్క్ షాప్ కు విధిగా హాజరు కావాల్సి ఉంటుందని తెలియజేశారు. పెన్షనర్ల ఫిర్యాదులను పరిష్కరించడం, ప్రతిపాదనలను వెంటనే సమర్పించడంలో శాఖాపరమైన అధికారులకు మార్గనిర్దేశం చేయడం, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయడం, పెన్షన్ సంబంధిత వ్యాజ్యాలను తగ్గించడం దీని లక్ష్యమని తెలిపారు. వర్క్‌షాప్ సందర్భంగా, అర్హత కలిగిన పెన్షనర్లు/చందాదారులకు పెన్షన్ చెల్లింపు ఆర్డర్లు (పి పిఓ లు) పంపిణీ చేయబడతాయని ఆయన



# పరువునష్టం కేసు.. రాహుల్ గాంధీకి బెయిల్

పొలిటికల్ పవర్ న్యూస్ నాసిక్ కోర్టులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. వినాయక్ దామోదర్ సావర్కర్‌పై వ్యాఖ్యల వ్యవహారంలో రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో మహారాష్ట్రలోని నాసిక్ న్యాయస్థానం రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు చేసింది. 2023లో %ఖఖ%లో చేసిన వ్యాఖ్యలకు రాహుల్‌పై %ఎణ% సావర్కర్ మేనల్లుడు సత్యకి సావర్కర్ ఈ పరువునష్టం కేసు వేశారు.





# నడవటానికి చేత కానీ వారికి వాకింగ్ స్టిక్స్ స్టాండ్స్ కుట్టు మిషన్ పంపిణీ

## తెలంగాణ ఉద్యమకారుడు టీజీ మహేష్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ,

పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో. వనపర్తి జిల్లా కొత్తకోట మండల పరిధిలోని భూత్కూర్ గ్రామంలో తెలంగాణ ఉద్యమకారులు టీజీ మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో దళిత కుటుంనానికి చెందిన శ్రీను కూతురికి కుట్టు మిషన్, నడవటానికి చేత కానీ వారికి వాకింగ్ స్టిక్స్ స్టాండ్స్ లను. ఉచ్చితంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నటువంటి 90 మంది విద్యార్థులకి హ్యాండ్ రైటింగ్ బుక్స్ పలకలు పంపిణీ చేశానని, రామానంతపురం గ్రామంలో జన్మించి చిన్నప్పటి నుంచి సేవాభావంతో కృషి చేయాలని తాను చదువుకున్న పాఠశాలకు గ్రీన్ బోర్డులను పంపిణీ చేశానని, కొంతమంది బీద విద్యార్థులకు డ్రస్సులు, ప్యాడ్లు, పెన్నులు, నోటు పుస్తకాలను పంపిణీ చేశానని అన్నారు. మండలంలోని పాలెం, కనిమేట్ట, రామకృష్ణాపురం, పామాపురం, నాటవెల్లి పెద్ద తాండ, ఊర గట్టు తాండ, విలియంకొండ తాండ, వివిధ గ్రామాల్లో వృద్ధులకు వికలాంగులకు నడవడానికి స్టిక్కులను స్టాండ్లను పంపిణీ చేశానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్,రాజవర్ధన్,భరత్, బాలస్వామి,ఈశ్వరయ్య, మోగులన్న,బొజ్జన్న,శేషు యువకులు గ్రామస్తులు పాల్గొనారు.




# డెంగ్యూ కేసులు వ్యాప్తి చెందకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

## ఫ్రైడే - డ్రై డే పక్కగా నిర్వహించాలి,
## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి,
## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం,





పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో. వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, నియంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ.డి.డి రిజిస్టరు, ల్యాబ్ ఇన్వెస్టిగేషన్ రిజిస్టరు పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రతి గర్భిణీ ఎ.ఎన్.సి నమోదు పక్కగా ఉండాలని సూచించారు. ప్రసవం రోజులు దగ్గరపడినప్పుడు ఆశావర్కర్లు అందుబాటులో ఉండి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరుగుచున్న సి. సెక్షన్ లు, అబార్షన్ల పై దృష్టి పెట్టి నియంత్రించాలని మెడికల్ సిబ్బందిని ఆదేశించారు.

వాతావరణ పరిస్థితుల కారణంగా జలుబు, జ్వరంతో వచ్చే రోగులందరికీ డెంగ్యూ, మలేరియా వంటి రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వచ్చే జ్వరం కేసుల నివేదిక తీసుకొని వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తకోటలో గత సంవత్సరం డెంగ్యూ కేసులు ఎక్కువగా వచ్చాయని, వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్రై డే రోజు డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో నీటి నిల్వ లేకుండా, పరిసరాలు శు



భ్రంగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. కొత్తకోట మున్సిపాలిటీలో బస్తీ దవాఖాన కొరకు భవనం చూడాలని మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ ను ఆదేశించారు. అనంతరం కొత్తకోట పెబ్బేరు జాతీయ రహదారి మిరాసపల్లి వద్ద మహిళా సంఘాల పెట్రోల్ బంక్ కు స్థల పరిశీలనచేశారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ కేటాయిస్తున్న నేపథ్యంలో కొత్తకోట పెబ్బేరు మధ్య మిరాస్ పల్లి వద్ద జాతీయ రహదారి పై మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకునేందుకు స్థలం పరిశీలించారు. జాతీయ రహదారి పై ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పెట్రోల్ బంక్ కు కేటాయిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వెంటనే డి.పి.ఆర్ సిద్ధం చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ పి.డి ఉమాదేవి ని ఆదేశించారు. అనంతరం పెద్దగూడెం గ్రామ శివారులో నడుస్తున్న జ్యోతిబా పూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను పరిశీలించారు.

జ్యోతి బా పూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన కలెక్టర్ సరైన వసతులు లేకపోవడమే కాకుండా అధికంగా అద్దె చెల్లిస్తుండటంతో వనపర్తి పట్టణం నాగవరం పరిధిలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (వై.టి.సి ) భవనానికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని డి.ఆర్డీఓ ను సూచించారు. జిల్లా వైద్య అధికారి డా. శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సైదయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, మెడికల్ ఆఫీసర్, పి.డి. డి ఆర్ డి ఓ ఉమాదేవి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నిరుపేద శ్రీ వైష్ణవ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

## మేడ్చల్ జిల్లాలో ఉన్న శ్రీ వైష్ణవులందరూ తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలి
## జన గణనలో శ్రీ వైష్ణవుల జనాభా శాతం ఎంత ఉందో తేల్చాలి

పీర్జాదిగూడ: 24 జులై (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుపేదల శ్రీ వైష్ణవులను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి రేషన్ కార్డ్స్ మరియు ఉచితంగా ఇండ్లను మంజూరు చేయాలని మేడ్చల్ జిల్లా శ్రీ వైష్ణవ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు ఆరుట్ల కరుణాకరచార్యులు, రాష్ట్ర అధ్యక్షులు పీచార కృష్ణమాచార్యులు, సంఘం రాష్ట్ర ప్రతినిధి మురళి వెంకటాచార్య, అధ్యక్షులు శ్రీకాంత్ కృష్ణమాచార్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, మేడిపల్లి మండలం పీర్జాదిగూడ నగర పరిధిలోని 17వ డివిజన్ విష్ణుపురి కాలనీలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా శ్రీవైష్ణవ సేవా సంఘం జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద శ్రీవైష్ణవులను ఆదుకోవాలని వారికి ఉచితంగా ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ పరిషత్ నుండి వచ్చే స్కీం లను రిలీజ్ చెయ్యాలని ప్రభుత్వానికి విన్నవించారు. టెంపుల్ రిజిస్ట్రేషన్లు చేయాలి కొత్త ధూప దీప నైవేద్యాలు ప్రవేశపెట్టాలి. ఎండోమెంట్ దేవాలయంలో కట్ అప్డేట్ 2017 ను ఎత్తివేయాలి బ్రాహ్మణ పరిషత్ ప్రారంభించాలని అందులో శ్రీవైష్ణవ కుటుంబాలను సభ్యులకు డైరెక్టర్లు 50 శాతం నియమించాలని కోరారు.

అదేవిధంగా మేడ్చల్ జిల్లాలోని శ్రీ వైష్ణవులందరూ తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలని కోరారు. జనగణనలో శ్రీ వైష్ణవుల జనాభా శాతం ఎంత ఉందో తేల్చి చెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీ వైష్ణవులను విస్మరించిందని అన్నారు. మతపరమైన అభివృద్ధితో పాటు శ్రీవైష్ణవులు ప్రాతినిధ్యం చేసే సంఘాలకు సమాజంలో గౌరవాన్ని కల్పిస్తూ, వారికి అవసరమైన సౌకర్యాలను తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. భవిష్యత్‌లో విద్య, ఉపాధి, ఇతర రంగాల్లో శ్రీవైష్ణవలకు ప్రభుత్వ పథకాల ద్వారా మరింత ప్రోత్సాహాన్ని కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. సంఘం సలహాదారులు, అప్పులా చార్యులు, శేషాచార్యులు, నర్సింహాచార్యులు, కొమాండూరి శ్రీకాంతాచార్యులు, వీరవెల్లి, శ్రీధరాచార్యులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలో నివసించే శ్రీ వైష్ణవులందరూ తప్పనిసరిగా సభ్యత్వం పొందాలని తెలిపారు. జనగణన సభ్యత్వం కొరకు ఈ నెంబర్ లో 91777 68420 సంప్రదించాలని సూచించారు.



# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు,**
**బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించాలి,**
**ఆపరేషన్ ముస్కాన్ లో 20 రోజులలో 50 మంది పిల్లలను రెస్క్యూ చేసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలలో చేర్పించాం,**
**జిల్లా వ్యాప్తంగా 7 కేసులు నమోదు,అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్,**



పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో. వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని, జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమై 20 రోజుల వ్యవధిలో వనపర్తి జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ దిగ్విజయంగా కొనసాగుతుందని, అన్ని శాఖల సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సమావేశం ఏర్పాటు చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ మాట్లాడుతూ జూలై 1 నుండి పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా టీమ్ లు ఏర్పాటు చేసి ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

హోటల్లు నందు, ఇటుక బట్టీల నందు, నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారి ని తల్లిదండ్రులకు గాని సంరక్షణ గృహాలకు కానీ చేర్చి యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల బాల్యం బడులకు అంకితం కావాలని, కార్మికులుగా కర్షకులుగా కొనసాగరాదని సూచించారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లాలో 50 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు, సంరక్షణ స్థలాలకు చేర్చి



తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలలో చేర్పించారు జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 కేసులను నమోదు చేసినట్లు,తెలిపారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హోటల్స్, లాడ్జ, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవని హెచ్చరించారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వారం రోజులు అన్ని శాఖల సమిష్టి కృషితో కొనసాగాలని ప్రతిరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ బాల కార్మికులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ముస్కాన్ ఎస్సై, రాము , ఏ.హెచ్.టి.యు ఎస్సై, అంజద్, లేబర్ ఆపిసర్, రఫీ,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, రవిరాజు, నరేందర్ హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు ఆపరేషన్ ముస్కాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



